# సూర్య ఉదయం
ప్రతి పదం... ప్రజా శ్రేయస్కరం
తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
సూర్య ఉదయం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర పదేశ్ ,తెలంగాణలో అన్ని నియోజకవర్గ, కేంద్రాలలో అసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడునుపూర్తి వివరాలకు సంప్రదించండి.
ఐడి కార్డు ఉచితం
యం.సునిల్ కుమార్
సూర్య ఉదయం తెలుగు దిన పత్రిక ఎడిటర్
సెల్ : 08512 254632



ఎడిటర్ : యం. సునీల్ కుమార్ సంపుటి : 08 సంచిక : 246 శుక్రవారం 28 - 08 - 2026 పేజిలు : 08 వెల రూ. 2 రూ/

Published From Kurnool : Circulated at VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam,Chittoor, Kurnool, Kadapa, Anantapuram, Hyderabad


## మోగనున్న స్థానిక
# ఎన్నికల నగారా

- మొదట మున్సిపాల్టీ , చివర్లో పంచాయతీ పోరు!
- అతిత్వరలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన
- ఎన్నికల నిర్వహణకు దాదాపుగా పూర్తయిన ఏర్పాట్లు
- ఓటరు జాబితా తయారీ ప్రక్రియ మొదలు, వచ్చే నెల 3న ప్రకటన




**అమరావతి :**

స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగిం చేందుకు దాదాపుగా ఏర్పాట్లు పూర్తయి నట్లుతెలుస్తోంది. మరికొన్నింటికి కోర్టు కేసులు కొలిక్కి వచ్చాక ఏర్పాట్లు ప్రారంభిస్తారు. ఇప్పటికే ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ మొదలవగా వచ్చే నెల 3న తుది జాబితాలు ప్రకటిస్తారు. స్థానిక సంస్థల ఎన్నికలకు అదనంగా లక్షా 50 వేల బ్యాలట్ బాక్సుల కోసం సరిహద్దు రాష్ట్రాల ఎన్నికల కమిషనర్లకు ఎస్ఈసీ అనిల్‌చంద్ర పునేఠా లేఖలు రాశారు.రాష్ట్రంలో 13 వేల 295 పంచాయతీలు, 61 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు దాదాపుగా పూర్తయ్యాయి. డివిజన్లు, వార్డుల పునర్విభజనపై హైకోర్టులో తాజాగా వేసిన కేసులు, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పంచాయ తీలను నగర పంచాయతీలుగా ఉన్నతీకరణ, పంచాయతీలు సమీప పుర, నగరపాలక సంస్థల్లో విలీనానికి వ్యతిరేకంగా వేసిన కేసులు కొలిక్కి వచ్చాక మరో 62 నగరాలు, పట్టణాల్లోనూ - మిగతా 2 లో

## అసెంబ్లీ భవన నిర్మాణంపై
# ఉన్నతస్థాయి సమీక్ష




- అధికారులకు స్పీకర్ కీలక ఆదేశాలు
- అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలని స్పీకర్ ఆదేశం
- 265 మంది ఎమ్మెల్యేలు, 110 మంది ఎమ్మెల్సీల కోసం ఏర్పాట్లు
- నార్మన్ ఫోస్టర్ సంస్థ ప్రతినిధులతో అధికారుల భేటీ
- ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతామన్న మంత్రి మనోహర్



## పల్నాడు ప్రమాదంపై
# జగన్ దిగ్భ్రాంతి

- చిలకలూరిపేట వద్ద ఆటోను ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు
- ఏడుగురు అక్కడికక్కడే మృతి
- ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం తీరని శోకాన్ని మిగిల్చిందన్న జగన్

**అమరావతి :**

పల్నాడు జిల్లా చిలకలూరిపేట అడ్డరోడ్డు వద్ద చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందడంపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయవాడ నుంచి తిరుపతి వెళ్తున్న - మిగతా 2 లో

## నేపాల్ వరదలకు
# భారత్ భారీ సాయం



- రెండో విమానంలో 37.5 టన్నుల సామగ్రి
- నేపాల్ వరద బాధితులకు భారత్ నుంచి రెండో విడత సాయం
- 37.5 టన్నుల మందులు, ఆహారం, మానవతా సహాయ సామగ్రి తరలింపు
- కర్ణాటక, తమిళనాడు నుంచి నేపాల్‌లో చిక్కుకున్న వారి వివరాల సేకరణ

**ఢిల్లీ :**

భారీ వరదలతో అతలాకుతలమైన నేపాల్‌కు భారత్ ఆపన్న హస్తం అందించింది. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు అవసరమైన 37.5 టన్నుల మానవతా సహాయ సామగ్రి, మందులు, ఆహారంతో భారత వాయుసేనకు చెందిన రెండో విమానం గురువారం నేపాల్‌కు బయలుదేరింది. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.నేపాల్ అధికారులతో భారత్ నిరంతరం సమన్వయం చేసుకుంటోందని జైశంకర్ తెలిపారు. గాలింపు, రక్షణ, సహాయక చర్యలకు అవసరమైన అన్ని విధాలా మద్దతు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. - మిగతా 2 లో




## 50వ ఏట అడుగుపెట్టిన
# 'రాయలసీమ ఎక్స్‌ప్రెస్'

- అర్ధ శతాబ్దపు సుదీర్ఘ ప్రయాణం
- 49 ఏళ్ల సుదీర్ఘ సేవలను పూర్తి చేసుకున్న రాయలసీమ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్
- 1977లో మీటర్ గేజ్ పట్టాలపై సాధారణ సర్వీసుగా సేవలను ప్రారంభించిన రాయలసీమ ఎక్స్‌ప్రెస్
- కొత్త రైళ్లు, వందేభారత్‌లు వచ్చినా ఈ రైలుకు తగ్గని క్రేజ్

**ఢిల్లీ :**

దక్షిణ మధ్య రైల్వేలో అత్యంత ప్రజాదరణ పొందిన రాయలసీమ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఒక అరుదైన, చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. 49 ఏళ్ల సుదీర్ఘ సేవలను విజయవంతంగా పూర్తి చేసుకుని, ఈ రైలు ఇప్పుడు 50వ సంవత్సరం (అర్ధ శతాబ్దం)లోకి - మిగతా 2 లో

# నేపాల్ వరదల్లో 288 మంది భారతీయులు గల్లంతు

- విదేశాంగ శాఖ
- తమిళనాడుకు చెందిన 21 మందిని సురక్షితంగా కాపాడిన అధికారులు
- టిబెట్‌లోనూ 200 మంది భారతీయుల సహాయ అభ్యర్థన
- నేపాల్ అధికారులతో భారత రాయబార కార్యాలయం సంప్రదింపులు



**ఢిల్లీ :**

పొరుగు దేశం నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా 288 మంది భారతీయులు గల్లంతయ్యారని భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) గురువారం వెల్లడించింది. ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన విదేశాంగ శాఖ, సహాయక చర్యల నిమిత్తం నేపాల్ అధికారులతో నిరంతరం సమన్వయం - మిగతా 2 లో

# కాన్పూర్‌లో కూలిన శిక్షణ విమానం

- ఇద్దరు పైలట్లు మృతి
- టేకాఫ్ అయిన 20 నిమిషాలకు కూలిన శిక్షణ విమానం
- ప్రమాదంలో పైలట్, కో-పైలట్ అక్కడికక్కడే మృతి
- గంగా నది సమీపంలోని పొలాల్లో కూలిన విమానం
- నియంత్రణ కోల్పోవడంతోనే ప్రమాదం జరిగిందని అంచనా
- ప్రమాద స్థలానికి చేరుకుని శకలాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు



**కాన్పూర్ :**

ఉత్తర్‌ప్రదేశ్ కాన్పూర్‌లోని గంగానది తీరంలో ఓ శిక్షణ విమానం కుప్పకూలగా, ఇన్‌స్ట్రక్టర్‌తో పాటు ఓ ట్రైనీ పైలెట్ ప్రాణాలు కోల్పోయారు. గార్గ్ ఏవియేషన్‌కు చెందిన రెండు ఇంజిన్లు కలిగిన 'టెక్నామ్' శిక్షణ విమానం గురువారం ఉదయం 11.30 గంటలకు కాన్పూర్‌లో టేకాఫ్ అయింది. గాల్లోకి ఎగిరిన 20 నిమిషాలకే కత్రి ప్రాంతంలోని నాథపుర్వా గ్రామం వద్ద గంగానది ఒడ్డున అదుపుతప్పి కుప్పకూలింది.ఈ ప్రమాదంలో గుజరాత్‌కు చెందిన ఇన్‌స్ట్రక్టర్ సచిన్ భాటియా, కర్ణాటకకు చెందిన ట్రైనీ పైలట్ అభిషేక్ పూజారి మృతి చెందారు. మరణించిన ఇన్‌స్ట్రక్టర్ సచిన్ భాటియాకు దాదాపు 3000 గంటల పాటు విమానం నడిపిన అనుభవం ఉందని కాన్పూర్ పోలీసులు తెలిపారు. - మిగతా 2 లో




## నకిలీ వైద్యులపై
# కఠిన నిఘా

- హైదరాబాద్ లో 12 మంది అరెస్ట్.. సజ్జనార్ తీవ్ర హెచ్చరిక
- నకిలీ వైద్యులపై హైదరాబాద్ పోలీసుల ఉక్కుపాదం
- విద్యార్హతలు లేని కొందరు డాక్టర్లమంటూ చెలామణి అవుతున్నారన్న సజ్జనార్
- నకిలీ డాక్టర్ల బారిన పడొద్దని ప్రజలకు హెచ్చరిక

**హైదరాబాద్ :**

వైద్యం పేరుతో అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ - మిగతా 2 లో

## ఫేక్ డాక్యుమెంట్లపై
# ఎన్నికల సంఘం గట్టి హెచ్చరిక




- ఓటర్ల జాబితా సవరణలో తప్పుడు పత్రాలిస్తే కఠిన చర్యలని హెచ్చరిక
- తెలంగాణ ఓటర్లకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి హెచ్చరిక
- రాష్ట్రవ్యాప్తంగా 92 లక్షల మందికి పైగా ఓటర్లకు నోటీసులు జారీ
- తప్పుడు సమాచారమిస్తే జైలు శిక్ష తప్పదని స్పష్టం

**హైదరాబాద్ :**

తెలంగాణలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎవరైనా తప్పుడు పత్రాలు సమర్పిస్తే కఠిన చట్టపరమైన చర్యలు - మిగతా 2 లో

## మీరాలం చెరువు అభివృద్ధి పనులన
# సీఎం రేవంత్ ఆకస్మిక పరిశీలన

- క్రేన్‌పైకి ఎక్కి పనులను చూసిన సీఎం రేవంత్ రెడ్డి
- సస్పెన్షన్ బ్రిడ్జి పనులను క్రేన్‌పై నుంచి పర్యవేక్షించిన ముఖ్యమంత్రి
- గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు
- వాటర్ స్పోర్ట్స్, ఐల్యాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచన
- మీరాలంలోకి మురుగునీరు రాకుండా పటిష్ట చర్యలు
- మీరాలం చెరువును ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు
- మూసీకి వరద నీరు సులభంగా వెళ్లేలా నాలా విస్తరణకు సూచన



**హైదరాబాద్ :**

హైదరాబాద్ పాతబస్తీలోని మీరాలం చెరువును అద్భుతమైన పర్యాటక, వినోద కేంద్రంగా తీర్చిదిద్దాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. స్పష్టమైన కాలపరిమితి పెట్టుకొని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్స్?కు కూడా ప్లాన్ చేయాలన్న రేవంత్‌రెడ్డి, సమీపంలోని జూపార్కును కూడా అనుసంధానం చేయాలని సూచించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ అథారిటీ చేస్తున్న మీరాలం ట్యాంకు అభివృద్ధి పనులను సీఎం రేవంత్‌రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు.చారిత్రక ప్రాధాన్యం కలిగిన మీరాలం చెరువును ప్రకృతి, వినోదం, విశ్రాంతిని ఆస్వాదించేలా ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మీరాలం చెరువును రేవంత్ రెడ్డి అకస్మికంగా సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. మీరాలం ట్యాంక్ చుట్టూ జరుగుతున్న పనులు, చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి పనులను ఆయన పరిశీలించారు.మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనులు సాగుతున్నాయి. చెరువు పునరుజ్జీవనం, ఐలాండ్లు, ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళిక చేసి పనులు చేపట్టారు. అధికారులు ఫొటోల ద్వారా పనుల పురోగతిని సీఎంకు వివరించగా, వాటిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. చెరువులోకి మురుగు నీరు చేరకుండా చర్యలు - మిగతా 2 లో

# సంపాదకీయం

## అప్పుల సుడిలో అమెరికా!

'వార్షిక ఆదాయం ఇరవై పౌండ్లు, వార్షిక వ్యయం పందొమ్మిది పౌండ్లు పందొమ్మిది షిల్లింగ్‌లు ఆరు పెన్నీలు, ఫలితం సంతోషం; వార్షిక ఆదాయం ఇరవై పౌండ్లు వార్షిక వ్యయం ఇరవై పౌండ్లు ఆరు పెన్నీలు, ఫలితం దుఃఖం! చార్లెస్ డికెన్స్ నవల 'డేవిడ్ కాపర్ఫీల్డ్'లోని విల్కిన్స్ మికాబర్ అనే పాత్ర ప్రబోధించిన ఈ ఆర్థిక వివేకాన్ని వ్యక్తులే కాదు, దేశాలూ పాటించవలసి ఉన్నది. ఆ ఆర్థిక సూత్రాన్ని విస్మరించినందునే అమెరికా జాతీయ రుణం అక్షరాలా 40 లక్షల కోట్ల డాలర్లను మించిపోయి ఇంకా పెరుగుతోంది. ఈ భారీ రుణంపై ఏటా 1 లక్ష కోట్ల డాలర్లకు పైగా వడ్డీ చెల్లిస్తున్నారు.అమెరికాకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? నిరంతర యుద్ధ వ్యయాలు, సంపన్న వర్గాలకు పెద్ద ఎత్తున పన్ను కోతలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధాల మూలంగా తీవ్రమవుతున్న ఇంధన, సరఫరాల సంక్షోభాలు, అంతర్జాతీయ కరెన్సీగా డాలర్ ప్రాబల్యం తగ్గడం మొదలైన కారణాలు ఎన్నో ఉన్నాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య విధానాలు పరిస్థితిని మరింతగా దిగజార్చివేస్తున్నాయి. ఫలితంగా అమెరికా జాతీయ రుణం ఆ దేశ స్థూల దేశియోత్పత్తిలో 126 శాతంగా ఉన్నది. పోటీదారు అయిన చైనా జాతీయ రుణం జీడీపీలో 83 శాతంగా మాత్రమే ఉండగా జపాన్ జాతీయ రుణం జీడీపీలో ఇంచుమించు 250 శాతంగా ఉన్నది. అయితే జపాన్ ప్రభుత్వం తీసుకున్న రుణాలలో అత్యధికం దేశీయ బ్యాంకులు, మదుపుదారుల నుంచి తీసుకున్నవే. అమెరికా తనకు అవసరమైన నిధులను చాలా వరకు ఫెడరల్ రిజర్వ్ బాండ్లను విక్రయించడం ద్వారా సమకూర్చుకుంటున్నది. ఈ బాండ్ల కొనుగోలుదారులలో అత్యధికులు విదేశీ సంస్థలు, మదుపుదారులే కావడం గమనార్హం.అమెరికా ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేసినవారు నష్టాలు వాటిల్లవచ్చనే భయంతో వాటిని విక్రయిస్తున్నారు. తక్కువ వడ్డీ రేట్లకు ఆ బాండ్లను మరిన్ని కొనడానికి నిరాకరిస్తున్నారు. ఈ పరిస్థితి కూడా అమెరికా రుణ సంక్షోభానికి దారితీసింది. దీని నుంచి బయటపడేందుకు తాను అమ్మిన బాండ్లను తానే కొనుగోలు చేసేందుకు అమెరికా సంసిద్ధమయినప్పటికీ పరిస్థితి మెరుగుపడడం లేదు. ఫెడరల్ ప్రభుత్వం తీసుకునే రుణం గరిష్ఠంగా 41.1 ట్రిలియన్ డాలర్లకు మించకూడదని గత ఏడాది అమెరికా కాంగ్రెస్ పరిమితి విధించింది. అయితే అంతకంతకూ పెరుగుతోన్న జాతీయ రుణ పరిమాణం ఆ గరిష్ఠ పరిమితిని 2027 ద్వితీయార్థంలో దాటుతుందని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు.అమెరికా రుణ సంక్షోభంలోని ఒక ముఖ్య విశేషం జాతీయ రుణ పరిమాణం కాదు. అది చాలా చాలా పెద్దదే, సందేహం లేదు. ఆ రుణ పెరుగుదల వేగమే కలవరపరిచే విషయం. ఇరవయో శతాబ్దాంతంలో అది కేవలం 6 ట్రిలియన్ డాలర్లు కాగా గత పది సంవత్సరాలలో రెట్టింపు కంటే అధికంగా పెరిగింది. గత ఒక్క ఏడాదిలోనే అది 3 ట్రిలియన్ డాలర్ల మేరకు అధికమయింది. ఈ పెరుగుదలలో కనీసం సగభాగం వడ్డీ చెల్లింపులకే పోతుంది. అమెరికా ప్రభుత్వ ఆదాయంలోని ప్రతి ఐదు డాలర్లలో 1 డాలర్ ఫెడరల్ రిజర్వ్ బాండ్లపై వడ్డీ చెల్లింపునకే వినియోగమవుతున్నట్టు అంచనా. ప్రతిసెకనూ 90వేల డాలర్ల మేరకు, దినసరిన 7.8 బిలియన్ డాలర్ల మేరకు జాతీయ రుణం పెరుగుతుందని కాంగ్రెస్ జాయింట్ ఎకనామిక్ కమిటీ వెల్లడించింది. 2036 సంవత్సరం నాటికి ఈ రుణభారం 64 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని కూడా ఆ కమిటీ పేర్కొంది ప్రతి అమెరిన్ పౌరుడిపై తలసరి రుణభారం 1,19,686 డాలర్లుగా లెక్క కట్టింది.అమెరికాకు ఈ రుణ దుస్థితి దాపురించడానికి డెమొక్రాటిక్, రిపబ్లికన్ ప్రభుత్వాలు రెండూ కారణమయినప్పటికీ డొనాల్డ్ ట్రంప్‌ను మరింత ఎక్కువగా వేలెత్తి చూపవలసి ఉన్నది. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా చేస్తానన్న ట్రంప్ నిజానికి అమెరికా పతనాన్ని మరింత వేగవంతం చేస్తున్నారు. వలసలపై ఆంక్షలు, ప్రపంచ దేశాలపై విచక్షణారహిత సుంకాల సమరం అమెరికాను అన్ని విధాల దెబ్బతీస్తున్నాయి. భౌగోళిక రాజకీయాలలోను, అంతర్జాతీయ ఆర్థిక రంగంలోనూ అభ్యుదయానికి కాకుండా అరాచకానికి ఆయన కారకుడు అవుతున్నారు. భారత్ సహా వర్ధమాన దేశాలన్నీ ఆర్థిక సంక్షోభం అంచుకు చేరుతున్నాయి.యుద్ధక్షేత్రాలలో దక్కని విజయాలు, ఆర్థిక రంగంలో తీవ్రమవుతున్న వైఫల్యాలతో వచ్చే నవంబర్‌లో మధ్యంతర ఎన్నికలకు వెళ్లుతున్న అమెరికా ట్రంప్‌కు మద్దతుగా నిలుస్తుందా లేక రెండున్నర శతాబ్దాల క్రితం తమ మహోన్నత గణతంత్ర రాజ్యాన్ని వ్యవస్థాపించిన స్వాప్నికులు, దార్శనికులు, కార్యదక్షుల స్ఫూర్తితో కొత్త ప్రస్థానాన్ని ప్రారంభిస్తుందా? ప్రపంచమంతా ఎదురుచూస్తున్న విషయమిది.



# మోగనున్న స్థానిక ఎన్నికల నగారా




**మొదటిపేజీ తరువాయి -** ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు చేస్తారు.పొరుగు రాష్ట్రాలకు లేఖలు: 2026 ఫిబ్రవరి 5 వరకు చేసిన చేర్పులు, మార్పులతో కేంద్ర ఎన్నికల సంఘం అందించిన ఓటర్ల జాబితాలతో పంచాయతీల్లో లక్షా 35 వేల వార్డుల ఓటర్ల తుది జాబితాల ప్రచురణ పూర్తయింది. వీటిలో నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీలను గుర్తించే ప్రక్రియ మొదలైంది. వచ్చేనెల 7న ఈ వివరాల్ని కలెక్టర్లు ప్రకటిస్తారు. వీటి ఆధారంగా సర్పంచులు, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. పంచాయతీల్లో లక్షా 30 వేల పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ దాదాపుగా కొలిక్కి వచ్చింది. వీటిపై ప్రజల నుంచి అభ్యంతరాలు, సలహాలు స్వీకరించి ఈ నెల 31న కలెక్టర్లు తుది ప్రకటన చేయనున్నారు.61 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో డివిజన్లు, వార్డుల వారీగా ఓటరు జాబితాల తయారీ ప్రక్రియ మొదలైంది. వచ్చే నెల 3న తుది జాబితాలు ప్రకటిస్తారు. రిజర్వేషన్లు ప్రకటించేందుకు అవసరమైన ఎస్సీ, ఎస్టీ, బీసీల వివరాలను వాటిలో నుంచి గుర్తించనున్నారు. అదే సమయంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపైనా అధికారులు చర్యలు తీసుకుంటారు. వచ్చే నెల మొదటివారంలో ఈ ప్రక్రియ పూర్తికానుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు అదనంగా లక్షా 50 వేల బ్యాలట్ బాక్సుల కోసం తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల ఎన్నికల కమిషనర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా లేఖలు రాశారు. రాష్ట్రంలో 50వేలకు పైగా బ్యాలట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయి. ఒకే నెలలో స్థానికసంస్థలకు వరుసగా ఎన్నికలు నిర్వహించాలంటే 2 లక్షల వరకు బాక్సులు అవసరమని అంచనా.మొదట మున్సిపాల్టీ ఎన్నికలు: పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో మొదట ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిచేసి వచ్చేనెల రెండోవారంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు కలెక్టర్ల ద్వారా గెజిట్ నోటిఫికేషన్లు అందించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. ఆ తర్వాత ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. రెండోదశలో పరిషత్ ఎన్నికలు, మూడోదశలో పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## అమరావతి అసెంబ్లీ భవన నిర్మాణంపై ఉన్నతస్థాయి సమీక్ష

**మొదటిపేజీ తరువాయి -** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో శాసనసభ భవన నిర్మాణాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలోని రెండో బ్లాక్‌లో భవన నిర్మాణ ప్రణాళికలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు పి. నారాయణ, నాదెండ్ల మనోహర్, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ సహా ఉన్నతాధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు. ఐకానిక్ భవనాల రూపకల్పన బాధ్యత వహించిన ప్రముఖ ఆర్కిటెక్చర్ సంస్థ 'నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్' ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొని డిజైన్లను వివరించారు. ఇంటీరియర్ డిజైన్, సభ్యుల సీటింగ్ సామర్థ్యం, అత్యాధునిక డిజిటల్ సాంకేతికత, భద్రతా వ్యవస్థలు, పార్కింగ్, సందర్శకుల సౌకర్యాలపై ఈ సందర్భంగా కూలంకషంగా చర్చించారు. భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం పెరగనున్న సభ్యుల సంఖ్యకు అనుగుణంగా 265 మంది ఎమ్మెల్యేలు, 110 మంది ఎమ్మెల్సీలు కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లు చేయనున్నారు. ఉభయ సభల సంయుక్త సమావేశాల నిర్వహణ కోసం విశాలమైన సెంట్రల్ హాల్‌తో పాటు, సందర్శకులకు అసెంబ్లీ విశిష్టతను వివరించేలా 'ఎక్స్‌పీరియన్స్ సెంటర్'ను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు, భవనం వద్ద అండర్‌గ్రౌండ్ పార్కింగ్ సౌకర్యం కల్పించి, దానిపై ఆహ్లాదకరమైన ఉద్యానవనాన్ని అభివృద్ధి చేయనున్నారు. సమీక్ష అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించారు.

## 50వ ఏట అడుగుపెట్టిన 'రాయలసీమ ఎక్స్‌ప్రెస్'




**మొదటిపేజీ తరువాయి -** అడుగుపెట్టింది. 1977లో మీటర్ గేజ్ పట్టాలపై అత్యంత సాధారణ సర్వీసుగా ప్రయాణాన్ని ప్రారంభించిన ఈ రైలు ఐదు పదుల కాలంలో పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యంత నమ్మకమైన 'పేదల బండి'గా నిలిచింది. కాలక్రమేణా ప్రయాణికుల నుంచి వచ్చిన భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ ఈ రైలును హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వరకు పొడిగించింది. అంతేకాకుండా సాధారణ ఎక్స్‌ప్రెస్ నుంచి సూపర్ ఫాస్ట్‌గా అప్‌గ్రేడ్ చేయడమే కాక, ఆధునిక ఎల్హెచ్‌బి (ౡనడీ) కోచ్‌లతో పాటు శక్తివంతమైన ఇంజన్లను అమర్చారు. ప్రస్తుతం ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి నుంచి ప్రారంభమయ్యే ఈ రైలు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల మీదుగా 890 కిలోమీటర్ల సుదీర్ఘ దూరాన్ని ప్రతిరోజూ విజయవంతంగా చేరుకుంటోంది. తరాలు మారుతున్నా, ఆధునిక సాంకేతికతతో ఎన్ని వందే భారత్, ఇతర కొత్త రైళ్లు వచ్చినా రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌కున్న క్రేజ్, ఆదరణ మాత్రం ఇసుమంతైనా తగ్గలేదు. ముఖ్యంగా వికారాబాద్ జిల్లా తాండూరుతో పాటు పలు ప్రాంతాల ప్రజలతో ఈ రైలుకు విడదీయరాని ప్రత్యేక అనుబంధం ఉంది. మూడు రాష్ట్రాల ప్రజల రవాణా అవసరాలను తీరుస్తూ, ఆత్మీయ బంధాన్ని పెనవేసుకున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ 50వ ఏట ప్రవేశించడంపై రైల్వే ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేపాల్ వరదలకు భారత్ భారీ సాయం

**మొదటిపేజీ తరువాయి -** బుధవారమే తొలి విడత సహాయాన్ని నేపాల్‌కు పంపింది. సుమారు 10 టన్నుల అత్యవసర సామగ్రితో భారత వాయుసేనకు చెందిన సీ-130జే హర్క్యులెస్ విమానం నేపాల్‌కు చేరుకుంది. తాజాగా రెండో విమానంలో దాదాపు 37.5 టన్నుల సామగ్రిని తరలించారు. ఇందులో మందులు, ఆహార పదార్థాలు, విపత్తు సహాయక సామగ్రి ఉన్నాయి. ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ అవసరాలను తీర్చేందుకు వీటిని వినియోగించనున్నారు. కాఠ్‌మాండులో భారత రాయబారి నవీన్ శ్రీవాస్తవ సహాయ సామగ్రిని నేపాల్ సంస్కృతి, పర్యాటక, పౌర విమానయాన మంత్రి ఖడక్ రాజ్ పౌడెల్‌కు అందజేశారు. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ కూడా నేపాల్‌కు అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేసింది. పొరుగుదేశంలో సంభవించిన విపత్తు నేపథ్యంలో తక్షణ సహాయం అందించడం 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానంలో భాగమని పేర్కొంది. ఇక భారత వాయుసేన అధికారులు సహాయ విమానాల నిర్వహణకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సీ-17 గ్లోబ్‌మాస్టర్ విమానం సుమారు 30 నుంచి 40 టన్నుల సహాయ సామగ్రి, వైద్య పరికరాలు, ఎన్‌డీఆర్‌ఎఫ్‌కు సంబంధించిన సామగ్రిని తీసుకెళ్తున్నట్లు విమాన కమాండ్ ఎల్ నాయక్ తెలిపారు. విమాన ప్రయాణ సమయం సుమారు గంటా 15 నిమిషాలు ఉంటుందని, కాఠ్‌మాండు చేరుకునేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. వాతావరణ పరిస్థితుల కారణంగా విమానం దిగలేని పరిస్థితి వస్తే.. భారత్‌లోని ప్రత్యామ్నాయ వైమానిక స్థావరాలకు మళ్లించేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.నేపాల్‌లో చిక్కుకున్న భారతీయుల ఆచూకీ కోసం పలు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. తమిళనాడు నుంచి మానసరోవర్ యాత్రకు వెళ్లిన వారిలో కొందరు వరదల కారణంగా చిక్కుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. యాత్రికుల పరిస్థితిని గంటగంటకూ పర్యవేక్షిస్తున్నామని తమిళనాడు మంత్రి ఏ రాజ్‌మోహన్ అసెంబ్లీలో వెల్లడించారు. ఇక బెంగళూరుకు చెందిన ఐదుగురు నేపాల్‌లో గల్లంతైనట్లు కర్ణాటక ఉపముఖ్యమంత్రి జీ పరమేశ్వర తెలిపారు. వారి ఆచూకీ కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అవసరమైతే కాఠ్‌మాండుకు సీనియర్ అధికారిని లేదా మంత్రిని పంపి సహాయక చర్యలను పర్యవేక్షిస్తామని వెల్లడించారు. బాధిత కుటుంబాల కోసం 1070 / 0802253707 టోల్‌ఫ్రీ నంబర్లను అందుబాటులోకి తెచ్చారు. ఈశా ఫౌండేషన్ సద్గురు జగ్గీ వాసుదేవ్ ఈ వరదలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈషా ఫౌండేషన్ కైలాశ్ యాత్ర బృందానికి చెందిన సుమారు 80 మంది సభ్యుల ఆచూకీ తెలియడం లేదని తెలిపారు. వీరిలో 77 మంది గల్లంతైనట్లు సమాచారం ఉందన్నారు. వరదల కారణంగా రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినడంతో ఘటనాస్థలికి వెళ్లలేకపోతున్నామని చెప్పారు. భారత, చైనా, అమెరికా రాయబార కార్యాలయాల ద్వారా అనుమతులు తీసుకుని సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.నేపాల్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నేపాల్ జాతీయ విపత్తు ప్రమాద తగ్గింపు, నిర్వహణ సంస్థప్రకారం ఇప్పటివరకు 175 మృతదేహాలను వెలికితీశారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంటున్నారు. 800 మందికిపైగా గల్లంతైనట్లు నేపాల్ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖనాల్ వెల్లడిం చారు. వారిలో 300 మంది వరకు భారతీయులు కొట్టుకు పోయి నట్లు చెప్పారు. అయితే, నేపాల్ టూరిజం బోర్డు మాత్రం ప్రభావిత ప్రాంతంలో 579 మంది ప్రయాణికులు గల్లంతైనట్లు తెలిపింది. వీరిలో 466 మంది విదేశీయులు, 113 మంది నేపాలీలు ఉన్నారు. 178 మంది భారతీయులు తెలిపింది. టిమురే ప్రాంతం నుంచి ఇప్ప టివరకు 123 మందిని హెలికాప్టర్ల ద్వారా సురక్షితంగా తరలి ంచారు.వీరిలో 94 మంది నేపాలీలు, 29 మంది విదేశీయులు ఉన్నారు.

## పల్నాడు ప్రమాదంపై జగన్ దిగ్భ్రాంతి

**మొదటిపేజీ తరువాయి -** ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, ఆటోను బలంగా ఢీకొన్న ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత హృదయవిదారకమని ఆయన అన్నారు.మృతులందరూ చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందినవారిగా గుర్తించారని, ఒకే ప్రాంతానికి చెందిన పలువురు ఇలా అనూహ్యంగా ప్రాణాలు కోల్పోవడం తీరని శోకాన్ని మిగిల్చిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. బాధితుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘోరాలు పునరావృతం కాకుండా రహదారి భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని అన్నారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, శోకతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## నేపాల్ వరదల్లో 288 మంది భారతీయులు గల్లంతు

**మొదటిపేజీ తరువాయి -** చేసుకుంటున్నట్లు తెలిపింది.విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇప్పటివరకు 21 మంది భారతీయులను సురక్షితంగా రక్షించినట్లు తెలిపారు. బాధితులంతా తమిళనాడుకు చెందిన వారని ఆయన స్పష్టం చేశారు. గల్లంతైన వారి ఆచూకీ కనిపెట్టేందుకు నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని ఆయన వివరించారు.ఇదిలా ఉండగా, టిబెట్‌లో చిక్కుకున్న సుమారు 200 మంది భారతీయులు సైతం సహాయం కోసం విజ్ఞప్తి చేసినట్లు జైస్వాల్ వెల్లడించారు. వారిని సురక్షితంగా తరలించేందుకు అవసరమైన ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. గల్లంతైన వారి గురించి మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని, సహాయక చర్యలను మరింత ముమ్మరం చేసినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది.

## నకిలీ వైద్యులపై కఠిన నిఘా

**మొదటిపేజీ తరువాయి -** వైద్యులపై హైదరాబాద్ నగర పోలీసులు ఉక్కుపాదం మోపారు. నగరంలో కనీస అర్హతలు లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తున్న నకిలీ వైద్యులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 12 మందిని గుర్తించి కఠిన చర్యలు తీసుకున్నామని పోలీస్ కమిషనర్ సజ్జనార్ వెల్లడించారు.కనీస వైద్య విద్యార్హతలు, ఎలాంటి పరిజ్ఞానం లేని కొందరు వ్యక్తులు తాము డాక్టర్లమంటూ చెలామణి అవుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు విచక్షణారహితంగా యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు, బీపీ, డయాబెటిస్ మందులను ఇస్తూ, ఇష్టారీతిన ఇంజక్షన్లు, సెలైన్లు ఎక్కిస్తున్నారని తెలిపారు. ఇటువంటి శాస్త్రీయత లేని వైద్యం వల్ల బాధితుల ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిండాలు దెబ్బతిని ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ సందర్భంగా నకిలీ డాక్టర్ల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు. క్లినిక్ లేదా ఆసుపత్రి రిసెప్షన్ వద్ద డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఉందో లేదో కచ్చితంగా గమనించాలని తెలిపారు. అలాగే వైద్యుడి బోర్డుపై పేరు, చదివిన విద్యార్హతలతో పాటు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఒకవేళ వైద్యుడి అర్హతలపై కొద్దిగా అనుమానం వచ్చినా అధికారిక వెబ్‌సైట్ ద్వారా వివరాలు చెక్ చేసుకోవచ్చని, రికార్డుల్లో వివరాలు కనిపించకపోతే ఆ వైద్యుడిని నకిలీగా పరిగణించవచ్చని స్పష్టం చేశారు.తీసుకుంటున్న చికిత్సపై సందేహాలు ఉంటే వెంటనే అర్హత కలిగిన మరో డాక్టర్ వద్ద 'సెకండ్ ఒపీనియన్' తీసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాజంలో ఎవరైనా నకిలీ వైద్యులు చలామణి అవుతున్నట్లు తెలిస్తే వెంటనే 'డయల్ 112' కి గానీ, స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలని కోరారు. ప్రజల ప్రాణాలతో ఆడుకునే నకిలీ డాక్టర్లపై నిరంతరం తనిఖీలు, కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## మీరాలం చెరువు అభివృద్ధి పనులన సీఎం రేవంత్ ఆకస్మిక పరిశీలన

**మొదటిపేజీ తరువాయి -** తీసుకోవాలన్నారు. చెరువు నుంచి మూసీలోకి వరద నీరు సాఫీగా వెళ్లేలా నాలాలను విస్తరించాలని సూచించారు. చెరువు పునరుజ్జీవనంతో పాటు నీటి నాణ్యతను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.వాటర్ స్పోర్ట్స్ నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. సాంకేతిక, పర్యావరణ, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా బోటింగ్, జల క్రీడలు, అడ్వెంచర్ కార్యక్రమాలు నిర్వహించే అవకాశాలను పరిశీలించాలన్నారు. యువతతో పాటు కుటుంబంలోని అందరూ కలిసి గడిపే ఆకర్షణీయమైన వినోద కేంద్రంగా మీరాలం మారుతుందని అభిప్రాయపడ్డారు. చెరువు చుట్టూ ఫుడ్‌కోర్టులు, పచ్చని పార్కులు, విశ్రాంతి ప్రదేశాలు, కుటుంబ వినోద సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. చిన్నారుల కోసం ప్రత్యేక ఆటస్థలాలు, వినోద, కార్యకలాపాల కేంద్రాలను కూడా అభివృద్ధి చేయాలన్నారు. పాదచారులకు అనుకూలంగా వాకింగ్, పబ్లిక్ స్పేస్‌లను తీర్చిదిద్దడంతో పాటు రవాణ సదుపాయాలు మెరుగుపరచనున్నారన్నారు.మీరాలం చెరువులో ఐలాండ్లను అభివృద్ధి చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పర్యాటకుల విశ్రాంతి కోసం ప్రకృతి సహజ సిద్ధమైన ప్రాంతాలను తీర్చిదిద్దడంతో పాటు టెంట్లు వేయాలని చెప్పారు. వెడ్డింగ్, ఈవెంట్ డెస్టినేషన్ల ఏర్పాటుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పీపీపీ విధానంలో ప్రైవేట్ భాగస్వామ్యంతో నాణ్యమైన పర్యాటక, వినోద సదుపాయాలు అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మీరాలం ట్యాంకు సమీపంలోని నెహ్రూ జూలాజికల్ పార్కుతో అనుసంధానం చేయాలని రేవంత్‌రెడ్డి సూచించారు. జూ సందర్శన, ప్రకృతి, చెరువు అందాలు, కుటుంబ వినోదం అన్నీ ఒకే పర్యాటక అనుభవంగా అందించడమే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

## కాన్పూర్‌లో కూలిన శిక్షణ విమానం



**మొదటిపేజీ తరువాయి -** కాగా, ప్రమాదం ధాటికి విమానం పూర్తిగా నుజ్జునుజ్జయింది. ఘటనా స్థలానికి చేరుకుని శకలాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు. ప్రమాద తీరును బట్టి విమానం ఏదైనా వస్తువును ఢీకొన్నట్లు తెలుస్తోందని, అయితే సమగ్ర విచారణ తర్వాతే కచ్చితమైన కారణం తెలుస్తుందని పోలీసు అధికారులు తెలిపారు.ప్రమాద స్థలం నుంచి వచ్చిన వీడియోల్లో ఆ ప్రాంతమంతా శకలాలు చెల్లాచెదురుగా పడి ఉన్నట్లు కనిపించింది. ప్రమాద సమయంలో పెద్ద పెద్ద శబ్దాలు వినిపించినట్లు స్థానికులు చెబుతున్నారు. భారీ శబ్దాలతో మొదట బాంబు పేలిందేమోనని, తీవ్ర భయాందోళనకు గురయ్యామని తెలిపారు. ప్రమాద సమయంలో పైలట్లు విమానం నుంచి బయటకు రావడానికి ప్రయత్నించారా లేదా అనే విషయాన్ని అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.మరోవైపు, ప్రమాదానికి గురైన విమానం 2023 నుంచి గార్గ్ ఏవియేషన్ యాజమాన్యంలో ఉంది. అయితే, ఈ విమానంలో నిర్వహణకు సంబంధించిన ఎలాంటి లోపాలు లేవని ఆ సంస్థ పేర్కొంది. ప్రమాదం జరిగిన అనంతరం కమిషనర్ లాల్, అదనపు పోలీస్ కమిషనర్లు విపిన్ తాడా, సంకల్ప్ శర్మ, చీఫ్ ఫైర్ ఆఫీసర్ దీపక్ శర్మ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.ఇదిలా ఉండగా, విమాన ప్రమాద ఘటనపై పౌర విమానయాన మంత్రిత్వ శాఖ స్పందించింది. "గంగా బ్యారేజ్ సమీపంలో కాన్పూర్ సివిల్ ఎయిర్‌పోర్ట్‌కు సుమారు 5 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ఖ-చీడీఎ రిజిస్ట్రేషన్ గల టెక్నామ్‌ప్రా2006ఖ విమానం గురువారం మధ్యాహ్నం ప్రమాదానికి గురైంది. ఈ విమానాన్ని కాన్పూర్‌కు చెందిన గార్గ్ ఏవియేషన్ లిమిటెడ్ నిర్వహిస్తోంది. ప్రస్తుతం ఈ విమానం కాన్పూర్ సివిల్ ఎయిర్‌పోర్ట్‌లోని లోకల్ ఫ్లయింగ్ ఏరియాలో శిక్షణా విమానయానంలో పనిచేస్తోంది. విమానంలో శిక్షణ పొందుతున్న పైలట్, శిక్షకుడు ఉన్నారు. ప్రమాదంలో ఇద్దరూ మరణించారు" అని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నుంచి ముగ్గురు అధికారుల బృందం ప్రమాద స్థలాన్ని సందర్శించనుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. దర్యాప్తు అనంతరం ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, కారణాలు తెలుస్తాయని తెలిపింది.

## ఫేక్ డాక్యుమెంట్లపై ఎన్నికల సంఘం గట్టి హెచ్చరిక




**మొదటిపేజీ తరువాయి -** తప్పవని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని, నకిలీ పత్రాలను సమర్పించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన ఆయన స్పష్టం చేశారు.ఓటర్లు సమర్పించే పత్రాలను, డిక్లరేషన్లను అధికారులు స్వతంత్రంగా ధ్రువీకరిస్తారని సీఈఓ కార్యాలయం వెల్లడించింది. ప్రభుత్వ అధికారికి తప్పుడు సమాచారం అందించడం భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 217 ప్రకారం శిక్షార్హమని పేర్కొన్నారు. అదేవిధంగా, ఓటర్ల జాబితా సవరణలో తప్పుడు డిక్లరేషన్ ఇస్తే ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్ 31 ప్రకారం జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 2 లక్షల మందికి పైగా ఓటర్లకు నోటీసులు జారీ చేశారు. మొత్తం మీద 92.8 లక్షల మంది ఓటర్లకు నోటీసులు అందజేయనున్నారు. వీరిలో 60.5 లక్షల మంది ఓటర్ల డేటాలో వ్యత్యాసాలు ఉండగా, మరో 32.3 లక్షల మంది వివరాలు 2002 ఓటర్ల జాబితాతో సరిపోలడం లేదని అధికారులు గుర్తించారు.విచారణ సమయంలో ఓటర్లు గానీ, వారి కుటుంబ సభ్యులు గానీ తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరు కావాలని అధికారులు సూచించారు. ఓటర్లు తమ వివరాల స్థితిని ఆన్‌లైన్‌లో మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి, ఎపిక్ నంబర్ నమోదు చేసి, ఓటీపీ ద్వారా స్వయంగా ధ్రువీకరించుకోవచ్చని వెల్లడించారు.

## 59 కోట్లకు చేరిన జన్‌ధన్ ఖాతాలు.. వీటిల్లో ఎంత డబ్బుందో తెలుసా?




దేశంలో ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన (పీఎంజేడీవై) ఖాతాల సంఖ్య 59 కోట్లు దాటింది. ఈ ఖాతాల్లో మొత్తం రూ.3.17 లక్షల కోట్ల డిపాజిట్లు ఉన్నాయి. 2014 ఆగస్టు 28న ప్రారంభమైన ఈ పథకం 12 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ వివరాలను వెల్లడించింది.జన్‌ధన్ ఖాతాల్లో 78 శాతం గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లోనే ఉన్నాయి. సుమారు 56 శాతం ఖాతాలు మహిళల పేరిట ఉన్నాయి. పేదలు, మారుమూల ప్రాంతాల ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం.2026 ఆగస్టు 19 నాటికి ఒక్కో ఖాతాలో సగటున రూ.5,356 ఉన్నాయి. గత 12 ఏళ్లలో ఒక్కో ఖాతాకు సగటు డిపాజిట్ 3.4 రెట్లు పెరిగింది. ఖాతాలను ప్రజలు ఎక్కువగా వినియోగిస్తున్నారని, పొదుపు అలవాటు పెరిగిందని ఇది సూచిస్తోందని ఆర్థిక శాఖ తెలిపింది.జన్‌ధన్ ఖాతాదారులకు ఉచిత రూపే డెబిట్ కార్డు లభిస్తుంది. దీనితో రూ.2 లక్షల ప్రమాద బీమా ఉంటుంది. అత్యవసర సమయంలో రూ.10 వేల వరకు ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయం కూడా ఉంది. జన్‌ధన్-ఆధార్-మొబైల్ (జేఏఎం) వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరుతోంది. మధ్యవర్తులు, జాప్యానికి అవకాశం లేకుండా ఆర్థిక సాయం అందుతోందని కేంద్రం తెలిపింది.

# నేపాల్ వరదలు ఏపీ, తెలంగాణకు చెందిన 29 మంది గల్లంతు

**నేపాల్ వరదల్లో చిక్కుకున్న తెలుగు రాష్ట్రాల యాత్రికులు**

**ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు, తెలంగాణకు చెందిన 22 మంది గల్లంతు**

**యాత్రికుల భద్రతపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమీక్షలు**

**బాధితుల సహాయం కోసం ఢిల్లీలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు**

**కేంద్ర ప్రభుత్వం, రాయబార కార్యాలయాలతో సమన్వయం**



నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల యాత్రికులను తీవ్ర కష్టాల్లోకి నెట్టాయి. ఈ విపత్తు కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు, తెలంగాణకు చెందిన 22 మందితో సహా మొత్తం 29 మంది ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు గురువారం తెలిపారు. వీరిని సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు యాత్రికుల ఆచూకీ తెలియరాలేదని, మరో 34 మంది సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. కర్నూలు-ఆదోనికి చెందిన నలుగురు టిబెట్‌లో క్షేమంగా ఉండగా, తిరుపతి ప్రాంతానికి చెందిన 28 మంది యాత్రికులు ఖాట్మండులో సురక్షితంగా ఉన్నట్లు రియల్-టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీ) ద్వారా సంప్రదించి నిర్ధారించుకున్నారు. గల్లంతైన ఏడుగురిలో చిత్తూరు, విజయవాడ, కాకినాడ, గుంటూరుకు చెందిన వారున్నారు. వీరిలో ముగ్గురు ఈశా ఫౌండేషన్ నిర్వహించిన యాత్రలో పాల్గొన్నారని, వారి ఫోన్లు స్విచ్ ఆఫ్ వస్తున్నాయని తెలిపారు.ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకురావడమే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బాధితుల వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, ఖాట్మండు, చైనాలలోని భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. రోడ్డు, వాయు మార్గాల పునరుద్ధరణతో పాటు, అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా యాత్రికులను తరలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యల కోసం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు.తెలంగాణకు చెందిన 22 మంది యాత్రికుల ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తెలిపారు. మొదట 23 మంది గల్లంతైనట్లు భావించినా, రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక యాత్రికుడు తన కుటుంబంతో మాట్లాడటంతో అతను సురక్షితంగా ఉన్నట్లు తేలింది. గల్లంతైన వారిలో ఆరుగురు తెలంగాణకు చెందినవారు కాగా, 17 మంది తెలంగాణ మూలాలున్న ఎన్నారైలు. వీరిలో చాలామంది నేపాల్-టిబెట్ సరిహద్దులోని రసువా, రసువాగఢి, గైరాంగ్ వంటి ప్రాంతాల్లో ఉన్నట్లు చివరిసారిగా తెలిసిందని అధికారులు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఢిల్లీలోని తెలంగాణ భవన్, హైదరాబాద్‌లోని సచివాలయంలో హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు దాదాపు 80-100 కాల్స్ వచ్చినట్లు తెలిపారు. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. కేంద్ర విదేశాంగ శాఖ, భారత రాయబార కార్యాలయాలతో సమన్వయం చేసుకుంటూ గల్లంతైన వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. బాధితుల కుటుంబాలు, ట్రావెల్ ఆపరేటర్ల నుంచి వచ్చిన సమాచారాన్ని ధ్రువీకరించుకుంటూ సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

# అమరావతిలోని వీఐటీ-ఏపీ, ఆక్టేవ్ మధ్య కీలక ఒప్పందం

**ఏఐ, ఎంఎల్, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విద్యార్థులకు శిక్షణ**

**రెండేళ్ల కాలపరిమితితో వీఐటీ-ఏపీ, ఆక్టేవ్ మధ్య ఒప్పందం**

**విద్యార్థులకు నేరుగా లభించనున్న రియల్-టైమ్ అనుభవం**



అమరావతిలోని వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం, ప్రముఖ సాంకేతిక సంస్థ 'ఆక్టేవ్' మధ్య రెండేళ్ల కాలపరిమితితో ఒక కీలక అవగాహన ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ వంటి వేగంగా ఎదుగుతున్న ఆధునిక సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఆచరణాత్మక శిక్షణను అందించడమే ఈ భాగస్వామ్య ఒప్పందం ముఖ్య ఉద్దేశం.ఈ ఒప్పందంలో భాగంగా ఆక్టేవ్ సంస్థకు చెందిన నిపుణులైన మెంటార్లతో కలిసి విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రాజెక్టులను రూపొందించనున్నారు. ప్రతి ప్రాజెక్టులోనూ ఒక ప్రొఫెసర్‌తో పాటు నలుగురు విద్యార్థులు, ఇద్దరు మెంటార్లు భాగస్వాములుగా ఉంటూ, మూడు నెలల నిర్ణీత వ్యవధిలో ప్రాజెక్టును పూర్తి చేసేలా ప్రణాళికను సిద్ధం చేశారు. దీనివల్ల విద్యార్థులకు రియల్-టైమ్ అనుభవం నేరుగా లభించనుంది.అంతేకాకుండా, మార్కెట్ అవసరాలకు తగినట్లుగా వీఐటీ-ఏపీలో కొత్త, మీ పాఠ్యాంశాల రూపకల్పనకు ఆక్టేవ్ సంస్థ తగిన సూచనలు, సలహాలు అందించనుంది. విద్యార్థులలో సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించేందుకు హ్యాకథాన్‌లు నిర్వహించడంతో పాటు, వారికి ఇంటర్న్‌షిప్‌లు, ఉద్యోగ అవకాశాల కల్పనలోనూ ఇరు సంస్థలు సంయుక్తంగా వ్యవహరించనున్నాయి. సాంకేతిక రంగానికి అవసరమైన ప్రతిభావంతులైన యువతను తీర్చిదిద్దడమే ఈ అవగాహన ఒప్పందం ప్రధాన లక్ష్యమని విశ్వవిద్యాలయ నిర్వాహకులు వెల్లడించారు.

# గవర్నర్‌గా మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి?

**సెప్టెంబర్‌లో కేంద్ర కేబినెట్‌లో మార్పులు జరగవచ్చని ప్రచారం**

**కిరణ్‌కుమార్‌రెడ్డికి గవర్నర్ పదవి దక్కవచ్చని ఊహాగానాలు**

**కిషన్ రెడ్డికి బీజేపీ పార్లమెంటరీ బోర్డులో చోటు దక్కే అవకాశం**

**70 ఏళ్లు దాటిన మంత్రులను తప్పించే యోచనలో ప్రధాని**

**మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న 12 స్థానాల భర్తీకి కసరత్తు**




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత, సెప్టెంబర్‌లో కేంద్ర ప్రభుత్వంలో కీలక మార్పులు జరగవచ్చని ఢిల్లీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణతో పాటు, పలు రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకం, బీజేపీ పార్లమెంటరీ బోర్డు కూర్పు వంటి అంశాలపై ఊహాగానాలు ఊపందుకున్నాయి.ప్రధాని మోదీ సెప్టెంబర్ 1న ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌ల పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి రానున్నారు. ఆయన వచ్చిన వెంటనే అధికార యంత్రాంగంలో మార్పులు మొదలవుతాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి గవర్నర్ పదవి లభించవచ్చని గట్టిగా ప్రచారం సాగుతోంది. అదే సమయంలో, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డికి పార్టీ పార్లమెంటరీ బోర్డులో సభ్యత్వం ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.ప్రస్తుతం మోదీ కేబినెట్‌లో 69 మంది మంత్రులు ఉండగా, రాజ్యాంగ నిబంధనల ప్రకారం మరో 12 మందిని నియమించుకునేందుకు అవకాశం ఉంది. ఈ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, 70 ఏళ్లు పైబడిన 12 మంది మంత్రులను పదవుల నుంచి తప్పించి, వారి స్థానంలో యువ నాయకులకు అవకాశం కల్పించాలని ప్రధాని మోదీ భావిస్తున్నట్లు సమాచారం.అయితే, కిరణ్‌కుమార్‌రెడ్డి నియామకంపై ప్రస్తుతానికి అధికారికంగా ఎలాంటి స్పష్టత లేదు. గతంలోనూ ఆయన పేరుపై ఇలాంటి వార్తలు వచ్చినప్పటికీ అవి నిజం కాలేదు. మొత్తం మీద, పార్టీలో అంతర్గత మార్పుల అనంతరం సెప్టెంబర్‌లో పునర్వ్యవస్థీకరణ ఖాయమని భావిస్తున్నప్పటికీ, ఎవరికి ఏ పదవి దక్కుతుందనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.

# 32వ రోజుకు 'ఇంటింటికీ తెలుగుదేశం'.. 88 లక్షల ఇళ్లకు టీడీపీ శ్రేణులు

**కొనసాగుతున్న 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం**

**ఇప్పటివరకు 88.47 లక్షల ఇళ్లను సందర్శించిన టీడీపీ శ్రేణులు**

**కూటమి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజాభిప్రాయ సేకరణ**

**కార్యక్రమానికి ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందన**




తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఇంటింటికీ తెలుగుదేశం -- 2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోంది. గురువారంతో ఈ కార్యక్రమం 32వ రోజుకు చేరుకుంది. ఇప్పటివరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 88.47 లక్షల కుటుంబాలను నేరుగా కలిశారు. కేవలం గురువారం ఒక్కరోజే 2,23,618 ఇళ్లను సందర్శించి రికార్డు సృష్టించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే లక్ష్యంగా టీడీపీ ముందుకు సాగుతోంది. అదే సమయంలో, ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలను, స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నారు. పార్టీ శ్రేణులు ప్రతి గడపకూ వెళ్లి, ఆయా కుటుంబాలకు అందుతున్న ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరిస్తున్నారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత, పేదలు, మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న చేయూతను తెలియజేస్తున్నారు.ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో ఈ కార్యక్రమం మరింత ఉత్సాహంగా సాగుతోంది. కేవలం పార్టీ నాయకులు, కార్యకర్తలే కాకుండా ప్రజలు కూడా పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. తమ సమస్యలను నేరుగా నాయకుల దృష్టికి తీసుకెళ్తూ, పలు సూచనలు కూడా అందిస్తున్నారు. ప్రజా భాగస్వామ్యంతో 'ఇంటింటికీ తెలుగుదేశం' ఒక ఉద్యమంలా మారిందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# కాల్వబుగ్గ రామేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి-ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**రూ. 2 కోట్లతో 16 వసతి గదుల నిర్మాణానికి భూమిపూజ**

**రూ. 45 లక్షలతో పూర్తయిన ప్రహరీ గోడ ప్రారంభం**





**సూర్య ఉదయం ప్రతినిధి ఆగస్టు 27) కర్నూల్ జిల్లా ఓర్వకల్లు :-** ఓర్వకల్లు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాల్వబుగ్గ గ్రామంలో భక్తుల సౌకర్యార్థం రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 16 వసతి గదుల నిర్మాణ పనులకు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి భూమిపూజ చేశారు. టీటీడీ పాలకమండలి సభ్యులు మల్లెల రాజశేఖర్, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ జి. నాగమునిలతో కలిసి గురువారం ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు ముందుగా శ్రీ బుగ్గ రామేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు సమర్పించారు. అనంతరం రూ. 5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆలయ ప్రహరీ గోడను ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, డైరెక్టర్ నాగముని ప్రారంభించారు. ఆలయ అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న మౌలిక వసతులపై అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నాగిరెడ్డి, నాయకులు హుస్సేనాపురం లక్ష్మణరావు, సుధాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సంజీవ రామ్ రెడ్డి, సుధాకర్, నాగేశ్వర్ రెడ్డిలతో పాటు వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ అధికారులు విశేషంగా పాల్గొన్నారు.

# డ్రైనేజీ మురుగుతో నిండిపోయిన కేపీహెచ్‌బీ 4వ ఫేజ్ రేషన్ షాప్





**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్‌పల్లి:** కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ డివిజన్ 4వ ఫేజ్‌లోని రేషన్ షాప్ పరిసరాల్లో డ్రైనేజీ మురుగుతో నిండిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేషన్ తీసుకునేందుకు వచ్చే ప్రజలు మురుగు నీరు, దుర్వాసన మధ్య నుంచి వెళ్లాల్సి రావడంతో ముక్కులు మూసుకుని రేషన్ తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. డ్రైనేజీ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రేషన్ షాప్ చుట్టుపక్కల నివసించే ప్రజలు సైతం తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని, అనారోగ్య సమస్యల కారణంగా ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు నిల్వ ఉండటంతో పరిసరాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొందని, వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



**సూర్య ఉదయం ప్రతినిధి, హైదరాబాద్:** అనారోగ్యంతో హైటెక్ సిటీలోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గవర్నర్‌కు అందుతున్న వైద్య చికిత్స, ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నట్లు సమాచారం. గవర్నర్ త్వరగా కోలుకోవాలని సీఎం ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట ఎంపీ వేం నరేందర్ రెడ్డి కూడా ఉన్నారు.

# నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్





**సూర్య ఉదయం ప్రతినిధి, సైబరాబాద్:** ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ గురువారం నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పనితీరు, ట్రాఫిక్ నియంత్రణ, అమలు చేస్తున్న ట్రాఫిక్ చర్యలను సమీక్షించారు. ఈ తనిఖీలో అదనపు డీసీపీ టి. హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ అంజనేయులుతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీలో భాగంగా జాయింట్ సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిబ్బంది విధుల నిర్వహణ, పని తీరును పరిశీలించారు. పోలీసు సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి బాధ్యతలు, ట్రాఫిక్ సంబంధిత విధుల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. 2025--26 సంవత్సరాలకు సంబంధించిన ట్రాఫిక్ చలాన్లు, ప్రమాద కేసులు, ఇతర ఎన్‌ఫోర్స్‌మెంట్ వివరాలను సమీక్షించి, గత గణాంకాలతో పోల్చారు. ట్రాఫిక్ నిబంధనల అమలును మరింత బలోపేతం చేసి, ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరిచేందుకు అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నార్సింగి, పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రోడ్ల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి, ప్రజా రవాణా, ఇతర రహదారి మౌలిక వసతుల అవసరాలను కూడా జాయింట్ సీపీ సమీక్షించారు. పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు అభివృద్ధి చెందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ట్రాఫిక్ నిబంధనల అమలు మరింత సమర్థవంతంగా ఉండాలని, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. నార్సింగి ప్రాంతంలో మెరుగైన ట్రాఫిక్ నియంత్రణతో పాటు రహదారి భద్రతను పెంపొందించేందుకు సమన్వయంతో పనిచేయాలని పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ఇవాళే గ్రామ, వార్డు సభలు ముసాయిదా ఓటర్ల జాబితాను వినిపించనున్న బీఎల్వోలు

**నేడు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు, వార్డు సభలు**
**6,353 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**
**తొలగించిన ఓటర్ల వివరాలు చదివి**
**వినిపించనున్న బీఎల్వోలు**
**నోటీసులు అందిన ఓటర్ల నుంచి వివరాల**
**సేకరణకు ఏర్పాట్లు**



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు జరగనున్నాయి. వివిధ కారణాలతో ఇప్పటికే తొలగించిన ఓటర్లలో అర్హులుంటే గుర్తించనున్నారు. కొత్త ఓటర్ల నమోదు, అడ్రస్, ఇతర వివరాల మార్పుపై అవగాహన కల్పించనున్నారు. ఎస్ఐఆర్‌లో భాగంగా అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేసి వివరణలు నమోదు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 92 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జనరేట్ చేసి పంపిణీ చేస్తున్నారు.బోగస్‌ఓటర్లపై అభ్యంతరాల స్వీకరణ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీల్లో గ్రామసభలు అలాగే పట్టణాలు, నగరాల్లో వార్డు సభలు జరగనున్నాయి. రాష్ట్రంలోని 36,353 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఈ సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గ్రామ, వార్డు సభల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, ఈఆర్ఓలు, ఏఈఆర్‌వోలపై సీఈవో సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మార్గదర్శకాలపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 3.38 కోట్ల ఓటర్లు ఉండగా ఇటీవల ఎన్యుమరేషన్ ప్రక్రియ తర్వాత 73.39 లక్షల ఓట్లు తొలగించారు.మరణించిన, చిరునామా మార్చిన డూప్లికేట్, అందుబాటులో లేని ఓటర్లను తొలగించినట్లు సీఈవో కార్యాలయం ప్రకటించింది. అలా తొలగించిన ఓటర్ల పేర్లను గ్రామసభల్లో చదివి వినిపిస్తారు. తొలగించిన ఓటర్లలో అర్హులుంటే గుర్తించి తిరిగి చేర్చే ప్రక్రియ చేపడతారు. ముసాయిదా జాబితాలో అనర్హులు, బోగస్ ఓటర్లున్నా స్థానికుల నుంచి అభ్యంతరాలు, వివరాలు నమోదు చేస్తారు.రద్దీ కాకుండా రోజూ కొద్ది మందికి నోటీసులు అక్టోబరు 1 నాటికి 18 ఏళ్లు నిండే యువతకు ఓటు నమోదు చేసేందుకు ఫారం 6, డిక్లరేషన్ ఇస్తారు. కొత్త ఓటు లేదా వివరాల మార్పు కోసం గ్రామసభల్లోనే ఫారం నింపి ఇవ్వొచ్చు. గ్రామ, వార్డు సభల్లో జరిగిన విషయాలన్నీ బీఎల్వోలు నమోదు చేయనున్నారు. నోటీసుల ప్రక్రియను వివరించి అవసరమైన ఫారాలు అందుబాటులో ఉంచుతారు. ముసాయిదా జాబితాలో ఉన్న 92.87 లక్షల ఓటర్లకు నోటీసులు జనరేట్ చేశారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో నోటీసులు ఇచ్చి వాటికి సమాధానాలు సేకరిస్తున్నారు. ఒకేసారి ఇస్తే రద్దీ ఏర్పడుతుందన్న ఉద్దేశంతో రోజూ కొద్ది మందికి ఇచ్చేలా జిల్లా కలెక్టర్లు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో 2002లో జరిగిన ఎస్ఐఆర్ వివరాలు ప్రస్తావించని వారితో పాటు వివరాల్లో స్పష్టత లేని వారికి కూడా నోటీసులు జారీ చేస్తున్నారు.వెంటనే ఆన్ లైన్‌జాబితాలో చేరుస్తారు అన్‌మ్యాపింగ్, అనామలిస్ ఓటర్లుగా పేర్కొంటూ నోటీసులు ఇస్తున్నారు. నోటీసు ఎందుకు వచ్చిందిఆధారాలు ఎప్పుడుఎక్కడఎవరికిసమర్పించాలో కూడా అందులో వివరిస్తున్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటించిన 12 డాక్యుమెంట్లలో అవసరమైనవి తీసుకొని నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతోంది. సరైన ఆధారాలు ఇచ్చిన వారి ఓటు వెంటనే ఆన్‌లైన్‌లో తుది జాబితాలో చేరుస్తున్నారు. అక్టోబరు 15 నాటికి నోటీసులు, అభ్యంతరాలన్నీ పరిష్కరించి అక్టోబరు 19న తుది ఓటర్ల జాబితాను సీఈవో కార్యాలయం వెల్లడించనుంది.

## తెలంగాణలో మరో 15 ఉద్యోగ ప్రకటనలు భారీ సంఖ్యలో పోస్టులు

**ఈ నెలాఖరు లేదంటే సెప్టెంబరులో టీజీపీఎస్సీ**
**నుంచి ఉద్యోగ ప్రకటనలు**
**భారీ సంఖ్యలో పోస్టులు వెలువడే అవకాశం**
**కంప్యూటర్ ఆధారిత పరీక్ష ముగిసిన వెంటనే**
**మార్కులు తెలిసేలా టీజీపీఎస్సీ ఏర్పాట్లు**

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ఈ నెలాఖరు లేదంటే సెప్టెంబరు నుంచి ఉద్యోగ నోటిఫికేషన్లను జారీ చేసేందుకు టీజీపీఎస్సీ (తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్) కసరత్తును పూర్తి చేసింది. ఈ ఏడాది ఇప్పటికే తొమ్మిది ప్రకటనలు ఇచ్చిన కమిషన్ మరో 15 నోటిఫికేషన్ల వరకు వెలువరించేందుకు సిద్ధం అవుతోంది. ఇప్పటికే పరిపాలన ప్రక్రియ తుదిదశకు చేరుకోవడంతో పోస్టుల సంఖ్య, అర్హతలు తదితర అంశాలను మరోసారి పరిశీలించి వీటికి ఆమోదం తెలిపే అవకాశాలు మెండుగా ఉన్నాయి.ఎక్కువగా ఫారెస్ట్ బీట్‌ఆఫీసర్‌పోస్టులు నెలకు రెండు, మూడు చొప్పున వెలువరించే ఈ ఉద్యోగ ప్రకటనల్లో భారీ సంఖ్యలోనే పోస్టులు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇంజినీరింగ్, ఇతర ప్రొఫెషనల్ కేటగిరీ పోస్టులను ప్రభుత్వం నియామకం చేయనుంది. ఇటీవల ఆర్థిక శాఖ అనుమతించిన 3,800 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీకి సంబంధిత ప్రతిపాదనలు అందాయి. ఇందులో అత్యధికంగా 1,398 అటవీ బీట్ అధికారి (ఫారెస్ట్‌బీట్‌ఆఫీసర్) పోస్టులు ఉన్నాయి. వీటి తర్వాత టౌన్‌ప్లానింగ్, స్టాటిస్టికల్ అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు ఎక్కువగా ఉన్నాయి.పరీక్ష ముగిసిన వెంటనే మార్కులు ఈ ఏడాదిలో ఇప్పటికే వెలువడిన తొమ్మిది ఉద్యోగ నోటిఫికేషన్లకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కూడా ముగిసింది. వాటికి పరీక్షలు నిర్వహించే విషయమై తాత్కాలిక షెడ్యూలును కమిషన్‌ప్రకటనలో పేర్కొంది. నియామకాలను వేగంగా పూర్తి చేసేందుకు సీబీఆర్‌టీ పరీక్షలు నిర్వహించడంతోపాటు పరీక్ష ముగిసిన వెంటనే అభ్యర్థికి అప్పటికే సిద్ధమైన ప్రాథమిక కీ ప్రకారం ఆ పరీక్షలో సాధించిన స్కోరు స్క్రీన్‌పై కనిపించేలా అత్యుత్తమ ఏర్పాట్లను చేస్తోంది. పరీక్షలను అభ్యర్థుల సంఖ్య ఆధారంగా బహుళ సెషన్లలో నిర్వహించడంతోపాటు మార్కులను నార్మలైజేషన్ విధానంలో లెక్కిస్తారు.7 వేలకుపై చిలుకు పోస్టులు ఉద్యోగ నియామకాల కోసం తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్‌నియామక మండలి సైతం వేగం పెంచింది. 7,437 ఎస్సై కానిస్టేబుల్‌ఉద్యోగాల భర్తీకి టీఎస్ ఎల్ పీఆర్ బీ జూలైలో నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. పోలీస్, ఫైర్, జైళ్లు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్) శాఖలకు సంబంధించి వేర్వేరుగా 4 నోటిఫికేషన్లు వెలువరించింది. వీటిలో ఎస్సై?, ఏఎస్సై, కానిస్టేబుల్ పోస్టులు మొత్తంగా 7 వేలకు పైగా పోలీసు పోస్టులు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న విభాగాల్లో నియామకాలు చేపట్టాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.

## పిఠాపురంలో ఆలయాల అభివృద్ధి  పవన్ కల్యాణ్ చొరవతో వేగంగా పనులు

**పిఠాపురం నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధి పనులు**
**వేగంగా జరుగుతున్నట్లు వెల్లడించిన ఉపముఖ్యమంత్రి పవన్**
**కళ్యాణ్ కార్యాలయం**
**పవన్ పర్యవేక్షణలో కీలక దశకు చేరుకున్న అభివృద్ధి పనులు**
**పిఠాపురం నియోజకవర్గంలో ఆలయాలు, భజన మందిరాల**
**అభివృద్ధి**
**పిఠాపురం నియోజకవర్గంలో ఆలయాలు, భజన మందిరాల**
**అభివృద్ధి**



పిఠాపురం నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయం వెల్లడించింది. చారిత్రక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుతూ, ఆ వైభవాన్ని భవిష్యత్ తరాలకు మరింత ఘనంగా అందించాలనే లక్ష్యంతో పవన్ చొరవ తీసుకొని ఆలయాల అభివృద్ధి, భజన మందిరాల నిర్మాణం, కళ్యాణ మండపాల ఏర్పాటు కోసం రూ. 30.66 కోట్ల నిధులను మంజూరు చేశారు. పవన్ పర్యవేక్షణలో ఈ అభివృద్ధి పనులు కీలక దశకు చేరుకున్నట్లు ప్రకటించింది.రూ.17.06 కోట్ల నిధులతో ఆధ్యాత్మికత కొలువైన క్షేత్రంలో అభివృద్ధి ఉండాలి. చరిత్ర ఉన్న చోట పరిరక్షణ ఉండాలి. సంస్కృతి ఉన్న చోట అది మరింత శోభిల్లాలి అనేది ఉప ముఖ్యమంత్రి పవన్ సంకల్పం. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని 24 ప్రముఖ దేవాలయాల అభివృద్ధి కోసం రూ.17.06 కోట్ల నిధులను కేటాయించారు. ఈ నిధులతో ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతులతో పాటు భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు జరుగుతున్నాయి. గొల్లప్రోలు సీతారామస్వామి ఆలయంలో ప్రాకార మండపం నిర్మాణం తుది దశకు చేరింది. కొత్తపల్లిలోని జగన్నాథ, సత్యనారాయణ స్వామి ఆలయాల్లో ధ్వజస్తంభాల ప్రతిష్ఠాపన పనులు పూర్తయ్యాయి. పిఠాపురం కొత్తపల్లి వీధిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకుల క్వార్టర్ల స్లాబ్ పనులు పూర్తయ్యాయి.శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రాలు శ్రీ కుంతీ మాధవస్వామి ఆలయంలో కాలక్షేప మండపం, రామకృష్ణాపూర్ సూర్యనారాయణ స్వామి ఆలయంలో రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కుక్కుటేశ్వర స్వామి ఆలయానికి రూ.5 కోట్లు, శ్రీ పాద శ్రీ వల్లభ దేవస్థానానికి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు మొదలు కానున్నాయి. పునరుద్ధరణ జరుగుతున్న ఆలయాల్లో శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. పంచ మాధవ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన 10వ శతాబ్దం నాటి శ్రీ కుంతీమాధవ స్వామి ఆలయంతోపాటు, పిఠాపురం రాజుల కాలం నాటి దేవాలయాలు ఈ ప్రాజెక్టు ద్వారా రూపు మార్చుకుంటున్నాయి. కీలకమైన ఆలయాల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆధునీకరణ పనులు చేపడుతున్నారు.ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణ పాడా (పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ) ఆధ్వర్యంలో పిఠాపురంలోని టీటీడీ కళ్యాణ మండపాన్ని ఆధునిక వసతులతో పునర్నిర్మించారు. ఇదే స్ఫూర్తితో ప్రస్తుతం యు.కొత్తపల్లి మండలంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించారు. వివాహాలు, ధార్మిక కార్యక్రమాలకు అనువుగా ఆధునిక వసతులతో ఈ కల్యాణ మండపాన్ని నిర్మించనున్నారు. మొత్తంగా రూ.30.66 కోట్లతో చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలు పిఠాపురం ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణతోపాటు ఆలయాల ఆధునీకరణ, భక్తులకు మెరుగైన సౌకర్యాల ఏర్పాటుకు ఉపయోగపడతాయని ఉపముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది.తొలి దశలో 48 భజన మందిరాల నిర్మాణం కాకినాడ జిల్లావ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించే లక్ష్యంతో 419 భజన మందిరాలను పునర్నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో తొలి దశలో 48 భజన మందిరాల నిర్మాణానికి రూ.11.60 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ భజన మందిరాలు కేవలం భక్తి కార్యక్రమాలకే పరిమితం కాకుండా భజనలు, ఆధ్యాత్మిక సమావేశాలు, స్థానిక సాంస్కృతిక వేడుకలు, గ్రామస్థాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తున్నట్లు పవన్ కార్యాలయం వివరించింది.

## తుది దశకు చేరుకున్న వెలిగొండ ప్రాజెక్ట్ పనులు  31న ప్రారంభం

**ముమ్మరంగా సాగుతున్న వెలిగొండ ప్రాజెక్ట్**
**తుది దశ పనులు**
**జలహారతి ఇచ్చేందుకు కాలువలో మెట్ల**
**నిర్మాణం కోసం పొక్లెయిన్‌లతో గుంతలు**
**మరో రెండు రోజుల్లో పూర్తి చేయనున్న**
**ప్రాజెక్ట్ తుది దశ పనులు**



వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును (ఫేజ్-1) 2026 ఆగస్టు 31న ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేసింది. ముఖ్యంగా ప్రాజెక్టుకు అత్యంత కీలకమైన ఫీడర్ కాలువ పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకుని, యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి.జోరుగా సాగుతున్న ఫీడర్‌కాలువ పనులు ఈ నెల 31న సీఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనుండటంతో తుది దశ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దోర్నాల మండలం గంటవానిపల్లె చెరువు సమీపంలోని ఫీడర్ కాలువ క్రాస్ రెగ్యులేటర్ వద్ద చంద్రబాబు కృష్ణా జలాలకు జలహారతి, క్రాస్ రెగ్యులేటర్ గేట్లను ఎత్తి నీరు వదలనున్నారు. అందుకోసం రెగ్యులేటర్లకు నాలుగు గేట్లను బిగించారు. వాటిని ఆపరేటింగ్ చేసే సిస్టంను బిగించే పని చేస్తున్నారు. కృష్ణా జలాలకు జలహారతి ఇచ్చేందుకు కాలువలో మెట్లను నిర్మాణ కోసం పొక్లెయిన్‌లతో గుంతలు తీస్తున్నారు. ఆ కాలువ పక్కన ఉన్న మట్టిని టిప్పర్లతో వేరే ప్రాంతానికి తరలిస్తున్నారు. మరో రెండు రోజుల్లో వాటిని పూర్తి చేసే పనిలో కార్మికులు నిమగ్నమయ్యారు.ముమ్మరంగా వెలిగొండ ప్రాజెక్ట్ తుది దశ పనులు పనులను పరిశీలించిన మంత్రి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న సందర్భంగా అక్కడ జరుగుతున్న తుది దశ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. జరుగుతున్న పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ట్రాక్టర్లతో భారీ ర్యాలీ ప్రతిష్ఠాత్మక వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం, నీటి విడుదలను పురస్కరించుకుని, మార్కాపురం ప్రాంతంలో రైతులు, కూటమి నాయకులు భారీ ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు. వందలాది అలంకరించిన ట్రాక్టర్లతో కూడిన ఈ భారీ ర్యాలీ బెస్తవారిపేట వై-జంక్షన్ వద్ద ప్రారంభమై కుంభం గచ్చుకాలువ వద్ద ముగిసింది. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ఈ ర్యాలీకి నాయకత్వం వహించి, రైతులతో కలిసి ఉత్సాహంగా పాల్గొనడంతో పశ్చిమ ప్రకాశం ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ర్యాలీ కార్యక్రమంలో కూటమి భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, నియోజకవర్గ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పశ్చిమ ప్రకాశం, మార్కాపురం జిల్లా ప్రజల, రైతాంగపు దశాబ్దాల నాటి కల నెరవేరుతున్న చారిత్రాత్మక ఘట్టం ఆసన్నమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను ఎన్నడూ లేని విధంగా వేగవంతం చేశారు. నాడు ఇదే వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన చంద్రబాబు, మళ్లీ ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ఈనెల 31వ తేదీన వెలిగొండ జలాలను జాతికి అంకితం చేస్తూ విడుదల చేయనుండటం ఎంతో శుభపరిణామం. ప్రాజెక్టు నిర్మాణంతో పాటు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న వెలిగొండ నిర్వాసితుల కష్టాలను గుర్తించి, వారికి తగిన నష్టపరిహారాన్ని అందజేసి ఆదుకున్న ఘనత కూడా కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది" అని తెలిపారు.

## సినిమాను మించిన కథ.. 40 ఏళ్లు పోలీసుల కళ్లుగప్పిన ఖైదీ.. టీచర్‌గా పనిచేసి, అవార్డులు పొంది రిటైర్




జీవిత ఖైదు శిక్ష పడిన ఓ వ్యక్తి పెరోల్‌పై బయటకు వచ్చి ఏకంగా 40 ఏళ్ల పాటు పోలీసుల కళ్లుగప్పి స్వేచ్ఛగా జీవించాడు. ఈ సుదీర్ఘ కాలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించి, ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకుని, పదవీ విరమణ కూడా చేశాడు. సినిమా కథను తలపించే ఈ వింత ఘటన మహబూబాబాద్ జిల్లాలో ఆలస్యంగా వెలుగుచూసింది.దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామానికి చెందిన సందెల వీరన్నకు ఓ కేసులో 1983లో వరంగల్ కోర్టు జీవిత ఖైదు విధించింది. అదే ఏడాది డిసెంబర్‌లో పెరోల్‌పై విడుదలైన అతడు.. 1984 మార్చిలో తిరిగి జైలుకు లొంగిపోవాల్సి ఉన్నా పరారయ్యాడు. అప్పటి నుంచి మహబూబాబాద్ జిల్లాలోనే ఉంటూ ప్రభుత్వ టీచర్‌గా ఉద్యోగం సంపాదించాడు. 2004లో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు కూడా అందుకుని, 2013లో రిటైరయ్యాడు.దాదాపు 40 ఏళ్ల తర్వాత, ఈ ఏడాది మే 16న వరంగల్ సెంట్రల్ జైలు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు వీరన్నను అరెస్ట్ చేసి చర్లపల్లి జైలుకు తరలించారు. అతడికి మూడేళ్ల పాటు పెరోల్, శిక్షా మినహాయింపు నిరాకరిస్తూ జైళ్ల శాఖ మెమో జారీ చేసింది. దీనిపై వీరన్న భార్య చారమ్మ హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ టి. మాధవీ దేవి ధర్మాసనం.. నిందితుడు ఉద్దేశపూర్వకంగానే తప్పించుకు తిరిగాడని స్పష్టం చేస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ ఘటనపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన న్యాయస్థానం, జైళ్ల శాఖ ఎంత నిర్లక్ష్యంగా ఉందో చెప్పడానికి ఇదో ఉదాహరణ అని వ్యాఖ్యానించింది. పెరోల్‌పై వెళ్లిన ఖైదీలను పర్యవేక్షించేందుకు పటిష్ఠమైన ట్రాకింగ్ వ్యవస్థతో పాటు కొత్త మార్గదర్శకాలు రూపొందించాలని జైళ్ల శాఖను ఆదేశించింది.

## గోదారమ్మ సందడి మొదలు ఐదారు రోజుల్లో అనకాపల్లికి నీళ్లు

**పోలవరం గోదావరి జలాలు ఎడమ కాలువ ద్వారా తూర్పు గోదావరి, కాకినాడ, అనకాపల్లి జిల్లాలకు**
**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సవాళ్లను అధిగమించి పనుల వేగవంతం**
**కూటమి ప్రభుత్వంలో వేగం పుంజుకున్న పోలవరం కూటమి ప్రభుత్వంలో వేగం పుంజుకున్న పోలవరం**



ప్రజల చిరకాల స్వప్నమైన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా, గోదావరి జలాలు ఎడమ కాలువ ద్వారా తూర్పు గోదావరి, కాకినాడ, అనకాపల్లి జిల్లాలకు ప్రవ హించ నున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సవాళ్లను అధిగమించి, పనులను వేగవంతం చేసింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మురారి, మల్లేపల్లి, బూరుగుపూడి, ప్రత్తిపాడు, చెందుర్తి, కత్తిపూడి, బెండపూడి, ఆరెం పూడి, గవరయ్య కోనేరుల వద్ద జాతీయ రహదారి దాటనుంది.గోదారమ్మ సందడి ఆరెంపూడి, బెండపూడి వద్ద వంతెనలు, ఓ వైపు 500 మీటర్ల చొప్పున 1,000 మీటర్ల అప్రోచ్ నిర్మాణం పూర్తయ్యింది. మంగళవారం ట్రాఫిక్‌ను మళ్లించారు. ఆయాచోట్ల ప్రధాన రహదారి తవ్వకం పనులు చేపడుతున్నారు. ఈ పనులు గురువారం నాటికి పూర్తవుతాయని, అనకాపల్లి జిల్లాకు నీరు వెళ్లేందుకు మార్గం సుగమమైందని అధికారులు తెలిపారు. ఐదారు రోజుల్లో కాలువలో గోదారమ్మ సందడి చేయనుంది. ఇప్పటికే నీటి ప్రవాహం మొదలైందని, బుధవారం సాయంత్రానికి రావికంపాడు వద్దకు చేరుతుందని ఈఈ గోవింద్ పేర్కొన్నారు. అక్కడి నుంచి క్రమంగా (సుమారు 1,000–1,500 క్యూసెక్కులు) నీరు పాయకరావుపేట మీదుగా అనకాపల్లి జిల్లాకు వెళ్లనుంది.అనకాపల్లిలో 1.50 లక్షల ఎకరాలకు నీరు ప్రతిష్ఠాత్మకంగా జరిగిన పనుల్లో అనేక సవాళ్లను అధిగమించారు. తొమ్మిది చోట్ల జాతీయ రహదారిని దాటి కాలువ ముందుకు సాగింది. అన్నవరం పంపా జలాశయం, తుని పట్టణ పరిధిలో తాండవ నది పరీవాహక ప్రాంతంపై అక్విడక్టులు నిర్మించారు. కుమ్మరిలోవ వద్ద రెండు కొండలను తొలుచుకుంటూ కాలువ నిర్మాణం జరిగింది. పంపా, ఏలేరు రిజర్వాయర్ల పరిధిలో ఆయకట్టుకూ నీరు అందే పరిస్థితులు ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లాలో 1.15 లక్షలు, కాకినాడలో 1.21 లక్షలు, అనకాపల్లి జిల్లాలో 1.50 లక్షల ఎకరాలకు నీరందనుంది. సాగునీటికి 84.808 టీఎంసీలు, తాగు అవసరాలు, పరిశ్రమలకు 23.44 టీఎంసీలను సర్కారు కేటాయించనుంది.పంపా జలాశయంపై అక్విడక్ట్‌పోలవరం చుట్టుపక్కల రహదారుల అభివృద్ధి :పోలవరం ప్రాజెక్టు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న గ్రామాలకు రహదారి అనుసంధానాన్ని మెరుగుపరచడానికి రూ.840 కోట్లతో ఆమోదం తెలిపినట్లు కేంద్ర రహదారి, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఎన్‌హెచ్–365 బీబీ సెక్షన్‌లో ఉన్న బుట్టాయగూడెం – ఎల్ఎన్‌డీపేట మధ్య 45.09 కిలోమీటర్ల ఠరహదారిని ఉన్నతీకరించడంతో పాటు పట్టిసీమ – కొవ్వూరు రహదారిని పేవ్‌డ్ షోల్డర్స్ సౌకర్యంతో రెండు వరుసలుగా విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్‌లో పోస్ట్ చేశాం

## విజయ్‌లా మన హీరోలు గెలవలేరు.. కారణం అదే జయప్రకాశ్ నారాయణ

**విజయ్ తరహా విజయం తెలుగు హీరోలకు సాధ్యం కాదన్న జేపీ  అవినీతి పోవాలంటారు కానీ**
**ఉద్యమాలకు ముందుకు రారని విమర్శ  'ఒకే ఒక్కడు' తరహా అద్భుతాలు ఆశించడం ప్రమాదకరమన్న**
**లోక్‌సత్తా వ్యవస్థాపకుడు వ్యవస్థాగత మార్పులకు 10-15 ఏళ్ల సమయం పడుతుందని వ్యాఖ్య**



తమిళనాడులో నటుడు విజయ్ సాధించిన అఖండ రాజకీయ విజ యం, తెలుగు రాష్ట్రాల్లోని సినీ హీరోలకు సాధ్యం కాదని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారా యణ (జేపీ) అభిప్రాయపడ్డారు. ప్రజలు అవినీతి అంతం కావాలని కోరుకుంటారు కానీ, దానికోసం ఉద్యమించడానికి ముందుకు రారని, ఇదే ఇక్కడి ప్రధాన సమస్య అని ఆయన విశ్లేషించారు.2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ ఊహించని రీతిలో ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో జేపీ మాట్లాడుతూ "తమిళనాడులో విజయ్ తరహాలో ఇక్కడి సినీ హీరోలకు సాధ్యం కాదు. అవినీతి అంతమవ్వాలని కోరుకుంటారు.. ఉద్యమించడానికి మాత్రం ఎవరూ ముందుకు రారు. జెన్ జీ ఉద్యమించినా 10–15 ఏళ్ల తర్వాతే ఫలితాలు వస్తాయి" అని స్పష్టం చేశారు. రజినీకాంత్, కమల హాసన్ వంటి అగ్ర నటులకు కూడా దక్కని విజయాన్ని విజయ్ సాధించారని ఆయన గుర్తుచేశారు.ప్రస్తుత తరం, ముఖ్యంగా యువత (జెన్–జీ) 'ఒకే ఒక్కడు' సినిమాలో మాదిరిగా తక్షణ అద్భుతాలు జరగాలని ఆశిస్తున్నారని, ఇది ప్రమాదకరమైన ఆలోచనా విధానమని జేపీ హెచ్చరించారు. వ్యవస్థాగత మార్పులు, నిజమైన అభివృద్ధికి చాలా సమయం పడుతుందని, కేవలం ఒక్క వ్యక్తితో రాత్రికి రాత్రే మార్పు సాధ్యం కాదని ఆయన వివరించారు.తెలుగు రాష్ట్రాల్లో ప్రజల ఆలోచనా ధోరణి భిన్నంగా ఉందని, అవినీతి నిర్మూలన జరగాలని బలంగా కోరుకున్నప్పటికీ, దాని కోసం సమష్టిగా, నిబద్ధతతో కూడిన ఉద్యమాలు చేపట్టేందుకు ముందుకు రావడం లేదని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది. ఈ కారణంగానే, ఇక్కడి సినీ హీరోలు రాజకీయాల్లోకి వచ్చినా విజయ్ స్థాయిలో విజయం సాధించడం కష్టమని జేపీ విశ్లేషించారు.

## హైదరాబాద్ నుంచి నేపాల్ వెళ్లిన వారు సురక్షితం

**నేపాల్‌లో మెరుపు వరదలతో 95 మంది మృతి, 500 మంది గల్లంతు  హైదరాబాద్ నుంచి కైలాస**
**యాత్రకు వెళ్లిన 156 మంది సురక్షితం తమకు సాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**
**బాధితులను రప్పిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పార్థసారథి**



హిమాలయ దేశం నేపాల్‌ను మెరుపు వరదలు ముంచెత్తాయి. ఈ ఆకస్మిక ప్రకృతి బీభత్సంలో ఇప్పటి వరకు 95 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 500 మంది వరకు గల్లంతయ్యారు. ఇదే సమయంలో కైలాస మాన సరోవర యాత్ర కోసం తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లిన యాత్రికుల భద్రతపై ఆందోళన నెలకొనగా, వారంతా క్షేమంగా ఉన్నట్లు తెలియడంతో కుటుంబసభ్యులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.వివరాల్లోకి వెళితే, కైలాస మానసరోవర యాత్రకు హైదరాబాద్ నుంచి వెళ్లిన 156 మంది యాత్రికుల బృందం సురక్షితంగా ఉన్నట్లు సమాచారం అందింది. వరదల ప్రభావం లేని ప్రాంతంలో వారు క్షేమంగా ఉన్నారని అధికారులు తెలిపారు. వీరంతా చైనా సరిహద్దుకు సమీపంలో సురక్షితంగానే ఉన్నప్పటికీ, భారీ వర్షాలు, వరదల కారణంగా రోడ్డు మార్గాలు పూర్తిగా కొట్టుకుపోయాయి. దీంతో వారు ఉన్న ప్రాంతం నుంచి నేపాల్ రాజధాని కాఠ్‌మాండూ చేరుకోవడం కష్టతరంగా మారింది. తమను సురక్షితంగా స్వదేశానికి చేర్చేందుకు ప్రభుత్వం సహాయం చేయాలని వారు కోరుతున్నారు. వీరిలో, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన యాత్రికులు కూడా ఉన్నారు. తాము ప్రస్తుతం చైనా భూభాగంలోని డార్సి ప్రాంతంలో ఓ హోటల్ లో ఉన్నామని, భూమికి 15 వేల అడుగుల ఎత్తులో ఉండడం వల్ల తమకేమీ వరద ముప్పులేదని తెలిపారు. అయితే, తాము సెప్టెంబరు 1న భారత్ తిరిగి రావాల్సి ఉందని, తమ వీసాలు ట్రావెల్ ఏజెన్సీ వద్ద ఉండడంతో ఎలా రావాలో అర్థం కావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వెంటనే స్పందించారు. ఆయన నేపాల్‌లో చిక్కుకున్న యాత్రికులతో ఫోన్‌లో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. వారిని సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వంతో సమన్వయం చేసి తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

## లక్ష్మణఫలం.. ఇలాంటి ఎన్నో రోగాలను నయం చేసే రామబాణం..!



బాగా అలసిపోయినవారు లక్ష్మణ ఫలం తింటే వెంటనే శక్తిని పుంజుకుంటారు. ఈ పండులో బి విటమిన్లు ఉంటాయి. ఇవి శక్తి ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో యాక్టివ్‌గా మారుతారు. లక్ష్మణ ఫలంలో కాల్షియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మారుస్తాయి. దీంతో ఆసీతాఫలం, రామాఫలం లాగే లక్ష్మణ ఫలం కూడా ఉంటుంది. దీనిని ఇంగ్లీష్‌లో ఆనోనా మ్యూరికాటా అని అంటారు. లక్ష్మణ ఫలంలో 12 రకాల క్యాన్సర్ కారక కణాలను నిర్మూలించే ఔషధగుణాలు ఉన్నట్లు పలువురు ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. లక్ష్మణఫల చెట్టు బెరడు, ఆకులు, విత్తనాలను ఆయుర్వేద వైద్య తయారీలో వాడుతున్నారు. ఈ పండు తరచూ తినటం వల్ల కడుపులో పురుగులను హరిస్తుంది. విష జ్వరాలను తగ్గించుటకు లక్ష్మణ ఫలాలు బాగా ఉపయోగపడతాయి. లక్ష్మణ ఫలం ఆకులతో తలలో పేలను నివారించేందుకు కూడా ఉపయోగిస్తారు. ఇందుకోస లక్షణ ఫలం ఆకులను ముద్దగా చేసి తలకు పట్టించుకుని బాగా మర్దన చేసుకోవడం జరుగుతోంది. పార్శ్వపు నొప్పి, మధుమేహం, మూత్రకోశ వ్యాధుల చికిత్సలో కూడా లక్ష్మణఫలాన్ని వాడుతున్నారు. బాలింతల్లో పాలు వృద్ధి చెందడానికి కూడా లక్ష్మణఫలం తగిన ఫలితాన్ని ఇస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ పండ్ల గింజలను పొడిచేసి నీళ్ళలో కలిపి రాసుకుంటే కండరాల నొప్పులు తగ్గుతాయని వినికిడి. విటమిన్ సి, విటమిన్ బీ1, విటమిన్ బీ2 పుష్కలంగా ఈ ఫలాల్లో లభిస్తుందని పలువురి వైద్యుల అభిప్రాయం. ఇంకా.. ఈ పండులో విటమిన్ సీ, విటమిన్ బీ1, విటమిన్ బీ2.. పుష్కలంగా లభిస్తాయట. కండరాల నొప్పి తగ్గడానికి, బాలింతల్లో పాల వృద్ధికి, పార్శ్వపు నొప్పి, షుగర్, మూత్రకోశ వ్యాధుల చికిత్సలోనూ లక్ష్మణఫలాన్ని ఉపయోగిస్తారట. విటమిన్ సి, విటమిన్ బీ1, విటమిన్ బీ2 పుష్కలంగా ఈ ఫలాల్లో లభిస్తుందని పలువురి వైద్యుల అభిప్రాయం.

### నేరేడు పండ్లు, గింజలు తింటే..

## దెబ్బకు షుగర్ కంట్రోల్!



ఆపిల్, నారింజ, అరటి పండ్లు తప్ప మరే ఇతర పండ్లను ఏడాదంతా దొరకవు. ముఖ్యంగా మన దేశంలో పండే సీజనల్ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అటువంటి వాటిల్లో నేరేడు పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రతి సీజన్‌లో ఆయా కాలాల్లో వచ్చే సీజనల్ పండ్లు మార్కెట్లో దర్శనమిస్తూ ఉంటాయి. అవి ఆయా ప్రత్యేక సీజన్‌లోనే దొరకుతాయి. అంతేగానీ మానకు కావలసినప్పుడు అవి దొరకవు. కాబట్టి ఏడాది పొడవునా దొరకని సీజనల్ పండ్లను ఎక్కువగా తినడం వల్ల పలు ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆపిల్, నారింజ, అరటి పండ్లు తప్ప మరే ఇతర పండ్లను ఏడాదంతా దొరకవు. ముఖ్యంగా మన దేశంలో పండే సీజనల్ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అటువంటి వాటిల్లో నేరేడు పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నేరేడు పండు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. నేరేడు పండులో విటమిన్ సి, బి12, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఖనిజాలు, ఫైబర్‌కు ఇవి మూలం. అందువల్ల ఆహారంలో క్రమం తప్పకుండా చేర్చుకోవడం వల్ల మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.నేరేడు పండ్లు శరీరానికి చల్లదనాన్ని అందిస్తుంది. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. నేరేడు పండ్లలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. నేరేడు పండ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఈ పండ్లలో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలకు చాలా మంచివని నిపుణులు అంటున్నారు. ఈ పండ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్త పరిమాణాన్ని పెంచడంలో సహాయపడుతుంది. తద్వారా రక్తహీనతను తొలగిస్తుంది. నేరేడు పండ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి సహాయపడతాయి. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఫలితంగా, దీనిని తిన్న తర్వాత కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే అలవాటును నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఆరోగ్యకరమైన వ్యక్తి రోజులో దాదాపు 200 గ్రాముల వరకు నేరేడు పండ్లు తినవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## గిన్నిస్ బుక్ లోకి ఎక్కిన 5 భారతీయ వంటకాలు ఇవే!



భారతీయ వంటకాలు అంటే ప్రపంచవ్యాప్తంగా గుర్తొచ్చేవి వాటి అద్భుతమైన రుచి, ఘుమఘుమలాడే సుగంధ ద్రవ్యాల మేళవింపు. అయితే, మన వంటకాలు కేవలం రుచిలోనే కాదు, వాటి భారీ పరిమాణంతోనూ చరిత్ర సృష్టించాయి. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో స్థానం సంపాదించి, భారతీయ పాకశాస్త్ర నైపుణ్యాన్ని, సామూహిక స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పాయి. అలా గిన్నిస్ బుక్‌కెక్కిన 5 భారతీయ వంటకాల ప్రత్యేకతలు ఏమిటో చూద్దాం.బిర్యానీ ప్రియులకు ఇదొక పండగలాంటి వార్త. 2008లో న్యూఢిల్లీలో ఏకంగా 14.06 టన్నుల (14,060 కిలోలు) బిర్యానీని తయారు చేసి ప్రపంచ రికార్డు నెలకొల్పారు. వేల కిలోల బియ్యం, మాంసం, నెయ్యి, సుగంధ ద్రవ్యాలను ఉపయోగించి, ఎందరో చెఫ్‌లు కలిసి ఈ బృహత్కార్యాన్ని పూర్తిచేశారు. బిర్యానీకి ప్రత్యేకతను తెచ్చిపెట్టే పొరల విధానాన్ని, అసలైన రుచిని ఇంత భారీ పరిమాణంలోనూ చెక్కుచెదరకుండా నిలబెట్టడం వారి నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచింది.పౌష్టికాహారంగా, సులభంగా జీర్ణమయ్యే వంటకంగా కిచిడీకి మంచి పేరుంది. ఈ సాధారణ వంటకం కూడా గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కించుకుంది. 2017లో న్యూఢిల్లీలో జరిగిన 'వరల్డ్ ఫుడ్ ఇండియా' కార్యక్రమంలో ప్రముఖ చెఫ్ సంజీవ్ కపూర్ నేతృత్వంలో సుమారు 50 మంది చెఫ్‌ల బృందం 918 కిలోల కిచిడీని వండి వడ్డించారు. రికార్డు నెలకొల్పిన తర్వాత, ఈ కిచిడీని పలు స్వచ్ఛంద సంస్థలకు పంచిపెట్టడం విశేషం. ఇది ఆహారం యొక్క పోషక విలువలతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తుచేసింది.తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచిన రికార్డు ఇది. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా, తాపేశ్వరం గ్రామానికి చెందిన మిఠాయి తయారీదారు పీవీవీఎస్ మల్లిఖార్జున రావు (మల్లిక్) ఈ అద్భుతాన్ని సృష్టించారు. 2016లో ఏకంగా 29,465 కిలోల బరువున్న భారీ బూందీ లడ్డూను తయారు చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. శనగపిండి, పంచదార, నెయ్యి, జీడిపప్పు, యాలకుల వంటి సంప్రదాయ దినుసులతో ఈ మహా లడ్డూను రూపొందించారు. పండుగలకు ప్రత్యేకంగా నిలిచే లడ్డూ, ఈ రికార్డుతో ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది.హైదరాబాద్ నగరం కూడా ఈ జాబితాలో తనదైన ముద్ర వేసింది. 2014లో ఇక్కడి 29 మంది చెఫ్‌ల బృందం కలిసి 16.68 మీటర్ల (సుమారు 54 అడుగుల 8 అంగుళాలు) పొడవైన దోశను తయారు చేసి రికార్డు సృష్టించింది. ఇంత పొడవున్న దోశను తయారుచేయడంలో చెఫ్‌ల మధ్య సమన్వయం, కచ్చితమైన సమయపాలన కీలకంగా నిలిచాయి. ముఖ్యంగా, దోశకు ఉండాల్సిన కాగితంలాంటి పల్చదనం, కరకరలాడే స్వభావాన్ని చివరి వరకు కాపాడటం ఒక పెద్ద సవాలు. ఈ ఘనత సాధించి వారు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.భారతీయుల దైనందిన ఆహారంలో భాగమైన చపాతీ కూడా గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించింది. 2012లో గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో దగడూ సేఠ్ గణపతి మహోత్సవం సందర్భంగా 145 కిలోల బరువున్న అతిపెద్ద చపాతీని తయారు చేశారు. దీనికోసం ప్రత్యేకంగా 3ఇ3 మీటర్ల కొలతలతో ఒక లోహపు పెనాన్ని తయారుచేశారు. దజన్ల కొద్దీ వాలంటీర్లు కలిసి పిండిని రుద్దడం, చపాతీని తిప్పడం, కాల్చడం వంటి పనుల్లో పాలుపంచుకున్నారు. ఇది ఒక సాధారణ వంటకాన్ని సామూహిక ప్రయత్నంతో అద్భుతంగా ఎలా మార్చవచ్చో తెలియజేసింది.

## 200 డిగ్రీల వేడి నీళ్ల నది.. దిగితే అంతే సంగతులు.. ఎక్కడ ఉందంటే.?







ప్రకృతి మనిషికి ఇచ్చిన గొప్ప వరం నదులు. ప్రపంచ వ్యాప్తంగా చిన్న పెద్ద అనేక నదులున్నాయి. నదుల ఒడ్డున అనేక ప్రఖ్యాత నగరాలు . ప్రముఖ క్షేత్రాలు వెలిశాయి. ఎక్కడ నీరు సమృద్ధిగా లభిస్తుందో.. అక్కడ నాగరికత వెల్లువిరుస్తుందనేది అందరికీ తెలిసిన విషయమే.. ఇక నదులు.. వాటి సోయగాలు మనిషికి ఎప్పుడు ఆనందం కలిగిస్తాయి. కెనడా ప్రపంచంలోనే అత్యంధికంగా నదులు కలిగిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ అన్ని నదుల విశిష్టతలను తలదాన్నెలా ఒక నది విశిష్టతను కలిగి ఉంది.. ఆ నదిలో నీరు 24 గంటలూ మరుగుతూనే ఉంటుంది. ఈ బాయిలింగ్ నది ఎక్కడ ఉన్నదో తెలుసా! అమెరికాలో అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయాకు ప్రాంతంలో ఒక విచిత్రమైన నదిని కనుగొన్నారు శాస్త్రవేత్తలు. కెనడా ప్రపంచంలోనే అత్యంధికంగా నదులు కలిగిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ అన్ని నదుల విశిష్టతలను తలదాన్నెలా ఒక నది విశిష్టతను కలిగి ఉంది.. ఆ నదిలో నీరు 24 గంటలూ మరుగుతూనే ఉంటుంది. ఈ బాయిలింగ్ నది ఎక్కడ ఉన్నదో తెలుసా%ూ%! అమెరికాలో%ూ% అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయాకు ప్రాంతంలో ఒక విచిత్రమైన నదిని కనుగొన్నారు శాస్త్రవేత్తలు.అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయా ప్రాంతంలో సముద్ర తీరంలో ఒక విచిత్ర నది ఉంది. ఆ నది నీరు 24 గంటలు వేడిగానే ఉంటుంది. అందుకనే ఈ నదిని "బాయిలింగ్ రివర్" అని అంటారు. ఈ నది అడవి మధ్యన ఉంటుంది.. అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయా ప్రాంతంలో సముద్ర తీరంలో ఒక విచిత్ర నది ఉంది. ఆ నది నీరు 24 గంటలు వేడిగానే ఉంటుంది. అందుకనే ఈ నదిని "బాయిలింగ్ రివర్" అని అంటారు. ఈ నది అడవి మధ్యన ఉంటుంది. అయినా నీరు 200 డిగ్రీల ఉష్ణోగ్రతతో నిత్యం మరిగిపోతూం టుంది. ఈ నదిని 2011 లో కనుగొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద థర్మల్ నది దాదాపు నాలుగు మైళ్ళ వరకు వేడిగా ప్రవహిస్తుంది. దాని వెడల్పు వద్ద 80 అడుగులు లోతు వద్ద 16 అడుగులు ఉంటుందని శాస్త్రజ్ఞులు చెప్పారు. అయినా నీరు 200 డిగ్రీల ఉష్ణోగ్రతతో నిత్యం మరిగిపోతూంటుంది. ఈ నదిని 2011 లో కనుగొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద థర్మల్ నది దాదాపు నాలుగు మైళ్ళ వరకు వేడిగా ప్రవహిస్తుంది. దాని వెడల్పు వద్ద 80 అడుగులు లోతు వద్ద 16



అడుగులు ఉంటుందని శాస్త్రజ్ఞులు చెప్పారు.ఈ నదిలో నీరు ఏ కాలమైన వేడిగా ఉంటుందని.. ఏ జంతువు ఈ నీటిలో పడినా బతకడం కష్టం అని అంటున్నారు. ఈ నదిలో నీటితో వంట కూడా చేసుకోవచ్చుట.. ఇలా నీరు ఇంతవేడిగా ఉండడానికి కారణం బహుశా నది అడుగున అగ్ని పర్వతం ఉండి ఉంటుంది అని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఈ నదిలో నీరు ఏ కాలమైన వేడిగా ఉంటుందని.. ఏ జంతువు ఈ నీటిలో పడినా బతకడం కష్టం అని అంటున్నారు. ఈ నదిలో నీటితో వంట కూడా చేసుకోవచ్చుట.. ఇలా నీరు ఇంతవేడిగా ఉండడానికి కారణం బహుశా నది అడుగున అగ్ని పర్వతం ఉండి ఉంటుంది అని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.ఏది ఏమైనా ప్రకృతిపై మనిషి పై చేయి సాధించాను అని భావించినప్పుడల్లా.. ఇదిగో ఈ వింత చూడు.. అని మనిషికి ప్రకృతి సవాల్ విసురుతూనే ఉంటుంది అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మీరు 'పెరు' వెళ్తే మాత్రం దీన్ని కచ్చితంగా సందర్శించండి. ఏది ఏమైనా ప్రకృతిపై మనిషి పై చేయి సాధించాను అని భావించినప్పుడల్లా.. ఇదిగో ఈ వింత చూడు.. అని మనిషికి ప్రకృతి సవాల్ విసురుతూనే ఉంటుంది అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మీరు 'పెరు' వెళ్తే మాత్రం దీన్ని కచ్చితంగా సందర్శించండి.

## మన దేశంలో ప్రకృతి అందాల మధ్య యోగా సాధనకు బెస్ట్ ప్లేసెస్ ఇవే..

















ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటారు. కనుక మీరు కూడా మొదటిసారి యోగా సాధన చేయబోతున్నా లేదా క్రమం తప్పకుండా చేయబోతున్నా.. ఈ రోజు భారతదేశంలోని కొన్ని ప్రశాంతమైన , సహజ సౌందర్య ప్రదేశాల గురించి తెలుసుకుందాం.. ఈ ప్రదేశాల్లో యోగా చేయడం ద్వారా శాంతిని పొందుతారు. అంతేకాదు శరీరానికి కూడా మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. యోగా ప్రియుల కోసం భారతదేశంలో చాలా అందమైన ప్రదేశాలు ఉన్నాయి. వాటిని అన్వేషించి అక్కడ యోగా సాధన చేయవచ్చు. ఇక్కడ యోగా కూడా నేర్చుకోవచ్చు. అంతేకాదు బిజీ జీవితం నుంచి కొంత సమయం కేటాయించి అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున అనేక యోగాసనాలను సాధన చేయవచ్చు. యోగా సాధన మీ శరీరానికి కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. భారతదేశంలో సందర్శించడానికి చాలా ప్రదేశాలు ఉన్నాయి. ఇక్కడ సహజ సౌందర్యాన్ని చూడవచ్చు. అంతేకాదు ఈ ప్రదేశాలు సాహస కార్యక్రమాలకు ఎంతో ప్రసిద్ధి చెందాయి. ఇంట్లో లేదా దగ్గర్లోని పార్కులో యోగా చేయడం ఎవరికైనా విసుగు తెప్పిస్తే.. ఈ యోగా దినోత్సవం రోజున భారతదేశంలోని కొన్ని అందమైన ప్రదేశాలను సందర్శించవచ్చు. పర్వతాలు, చుట్టూ ఉన్న పచ్చదనం అందమైన దృశ్యాలను చూడటంతో పాటు మీరు యోగా చేయగల ప్రదేశాలను ఎంచుకుని ఈ ప్రదేశాలను అన్వేషించవచ్చు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. ఎందుకంటే 2014 డిసెంబర్ 11న, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలనే ప్రతిపాదనను ఐక్యరాజ్య సమితిలోని 177 మంది సభ్యులు ఆమోదించారు. భారతదేశం చేసిన ఈ ప్రతిపాదనను 90 రోజుల్లో ఆమోదించారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తన ప్రసంగంలో ప్రపంచ సమాజానికి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. ఎందుకంటే 2014 డిసెంబర్ 11న, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలనే ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితిలోని 177 మంది సభ్యులు ఆమోదించారు. భారతదేశం చేసిన ఈ ప్రతిపాదనను 90 రోజుల్లో ఆమోదించారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తన ప్రసంగంలో ప్రపంచ సమాజానికి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

రిషికేశ్, ఉత్తరాఖండ్: రిషికేశ్‌ను యోగా రాజధాని అని పిలుస్తారు. గంగా నది ఒడ్డుకు వెళ్లి ఇక్కడ యోగా చేయవచ్చు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కూడా ఇక్కడ జరుపుకుంటారు. దీనికి దేశ, విదేశాల నుంచి ప్రజలు వస్తారు. రిషికేశ్‌లో యోగా నేర్చుకోవాలనుకుంటే.. ఇక్కడ పరమార్థ నికేతన్, శివానంద్ ఆశ్రమం, సాధన మందిరం, హిమాలయ యోగా ఆశ్రమం వంటి కొన్ని ప్రదేశాలు ఉన్నాయి. రిధర్మశాల, హిమాచల్ ప్రదేశ్: హిమాలయాల ఒడిలో ఉన్న ధర్మశాల యోగాకు సరైన ప్రదేశం. ఇక్కడ ప్రశాంతమైన వాతావరణం ధ్యానానికి ఉత్తమమైనది. ధర్మశాలలోని సహజ సౌందర్యాన్ని ఆరాధించడం వల్ల యోగా ఆనందం మరింత పెరుగుతుంది. ఇక్కడ భాగ్సు యోగా సెంటర్, సిద్ధి యోగా, యూనివర్సల్ యోగా సెంటర్, యోగా ఇండియా వంటి కొన్ని ప్రసిద్ధ యోగా కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ యోగా నేర్చుకోవచ్చు. గోవా: యోగాకు గోవా ఉత్తమైంది. గోవాలోని ప్రకృతి సౌందర్యం, బీచ్‌లు పార్టీలకు మాత్రమే కాదు యోగాకు కూడా ఉత్తమమైనవి. ఇక్కడ యోగా నేర్చుకునే అనేక యోగా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. త్రిమూర్తి యోగా సెంటర్, లోటస్ నేచర్, కేర్, బాంబూ యోగా రిట్రీట్, హిమాలయన్ యోగా వ్యాలీ వంటి అనేక రిట్రీట్‌లు, యోగా కేంద్రాలు గోవాలో ఉన్నాయి.

గోవా: యోగాకు గోవా ఉత్తమైంది. గోవాలోని ప్రకృతి సౌందర్యం, బీచ్‌లు పార్టీలకు మాత్రమే కాదు యోగాకు కూడా ఉత్తమమైనవి. ఇక్కడ యోగా నేర్చుకునే అనేక యోగా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. త్రిమూర్తి యోగా సెంటర్, లోటస్ నేచర్, కేర్, బాంబూ యోగా రిట్రీట్, హిమాలయన్ యోగా వ్యాలీ వంటి అనేక రిట్రీట్‌లు, యోగా కేంద్రాలు గోవాలో ఉన్నాయి.

కేరళ: కేరళ దాని సహజ సౌందర్యానికి మాత్రమే కాదు ఆయుర్వేద చికిత్స , యోగాకు కూడా ప్రసిద్ధి చెందింది. యోగా ప్రియులకు ఇంతకంటే ప్రశాంతమైన , అందమైన ప్రదేశం మరొకటి ఉండదు. ఈ నగరంలో శివ ఋషి యోగా, ఏకం యోగ శాల, ??ఋషికేశ్ యోగాపీఠ్ వంటి అనేక యోగా కేంద్రాలు ఉన్నాయి, ఇక్కడ ఎవరైనా సరే ఆసక్తి ఉంటే యోగాలో శిక్షణ పొందవచ్చు.

పాండిచ్చేరి: చేయడానికి ప్రశాంతమైన ప్రదేశం కోసం చూస్తున్నట్లయితే.. తమిళనాడులోని పాండిచ్చేరి నగరం ఉత్తమమైనది. పాండిచ్చేరి ఆశ్రమాలు యోగా, ధ్యానానికి ప్రసిద్ధి చెందాయి. ఇక్కడ అనేక రకాల యోగాసనాలు నేర్పించే అనేక శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. చందు ఆశ్రమం, తిరుమూలర్ యోగా కేంద్రం, ఆనందమయ యోగా కేంద్రంలో ప్రశాంతంగా యోగా చేయవచ్చు.

ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు ఇంట్లో లేదా తోటలో యోగా చేయడానికి బదులుగా భారతదేశంలోని 5 అందమైన ప్రదేశాల్లోని అందమైన దృశ్యాలను చూస్తూ యోగా చేయవచ్చు. రిషికేశ్ నుంచి గోవా వరకు, యోగాను సులభంగా నేర్చుకోగల అనేక యోగా శిక్షణా కేంద్రాలు ప్రతిచోటా ఉన్నాయి.

## ఆరోగ్యానికి ఏది మంచిది..? నిపుణులు ఏం చెబుతున్నారు..?

చికెన్ అంటే చాలా మందికి ఇష్టం. మార్కెట్ లో తక్కువ ధరలో దొరికేది బ్రాయిలర్ చికెన్ అయినా.. ఆరోగ్యపరంగా దీనికి తక్కువ మార్కులే వేయాలి. ఇది త్వరగా పెరిగేలా మందులు వాడుతారు. కానీ మన పాత కాలపు నాటుకోడి మాత్రం ఆరోగ్యానికి చాలా మంచిదని పేరు పొందింది. బ్రాయిలర్ చికెన్ తక్కువ ధరలో దొరుకుతుంది. కానీ ఇది కృత్రిమంగా పెరుగుతుంది. దాని పెంపకం సమయంలో హార్మోన్లు, యాంటీబయాటిక్స్ వంటివి ఎక్కువగా వాడతారు. దీని వల్ల దీన్ని తరచుగా తినేవారికి కొలెస్ట్రాల్ పెరగడం, తక్కువ రోగనిరోధక శక్తి, హార్మోన్ల సమతుల్యం కాకపోవడం, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల వంటి అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. నాటుకోడి సహజంగా పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో స్వేచ్ఛగా తిరుగుతూ పెరిగే ఈ కోడి శరీరానికి శక్తిని ఇస్తుంది. ఇది ఎలాంటి మందులు లేకుండా పెరిగే కోడి. ఆరోగ్యానికి చాలా మంచిది.





నాటుకోడిలో ప్రొటీన్లు అధికం
కొందరికి అవసరమైన తక్కువ కొవ్వు
శరీరం పెరుగుదలకు సాయపడుతుంది
బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఎంపిక
రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది

నాటుకోడి మాంసం శరీరానికి అవసరమైన పోషకాలను ఇస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సాయపడుతుంది. అలసట తగ్గించి శక్తినిస్తుంది. ఇంకా జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో ఇది ఉపయోగపడుతుంది. నాటుకోడిలో ఉండే విటమిన్ డి, కాల్షియం, బీ12 విటమిన్లు వంటి పోషకాల వల్ల

నరాలు బలపడతాయి
ఎముకలు గట్టిగా అవుతాయి
శారీరక శ్రమ తగ్గి శక్తి పెరుగుతుంది
ఆడవారికి, గర్భిణీ స్త్రీలకు నాటుకోడి

నాటుకోడి గుడ్లలో ఉన్న ప్రొటీన్, కాల్షియం గర్భిణీ స్త్రీలకు, వారి కడుపులోని శిశువులకు అవసరమైన పోషకాలను ఇస్తుంది. పురుషుల్లో నరాల బలహీనత, వీర్యం నాణ్యతకు సంబంధించిన సమస్యలను కూడా తగ్గించడంలో ఇది సహాయపడుతుంది నాటుకోడి ఆరోగ్యానికి మంచిదైనా బీపీ లేదా కొలెస్ట్రాల్ ఉన్నవారు ఎక్కువగా తినకూడదు. వేయించి తినడం కన్నా కూరగా చేసుకుని గ్రిల్ చేసిన రూపంలో తినడం మంచిది. ఎక్కువ నూనె వాడితే దాని ఆరోగ్య ప్రయోజనాలు తగ్గిపోతాయి. ధర పరంగా బ్రాయిలర్ చికెన్ చవకైనా, ఆరోగ్యానికి హానికరం కావచ్చు. నాటుకోడి అయితే ఖరీదైనా, సహజమైన శక్తిని, పోషకాలను అందించే గొప్ప ఆహారం. క్రమం తప్పకుండా సరైన పద్ధతిలో తీసుకుంటే శరీరానికి ఆరోగ్యం, శక్తిని అందించే మంచి ఎంపిక ఇది.

# 3 శాతానికి పైగా పడిపోయిన బిలియన్ బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ షేర్లు

ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్ గ్రోవ్ మాతృ సంస్థ అయిన బిలియన్‌బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ షేర్లు బుధవారం ట్రేడింగ్‌లో 3% పైగా పడిపోయాయి. ఒక భారీ బ్లాక్ డీల్ కారణంగా షేర్లపై ఒత్తిడి పెరిగింది. దాదాపు రూ. 2500 కోట్ల విలువైన లావాదేవీలో కంపెనీ ఈక్విటీలో దాదాపు 2.1% వాటా అయిన 12.75 కోట్ల షేర్లు చేతులు మారడంతో ఈ స్టాక్ ధర రూ. 196.54కు పడిపోయింది. ఉదయం సెషన్‌లో ట్రేడింగ్ వాల్యూమ్ గణనీయంగా పెరిగింది. ఎన్ఎస్ఈలో మూడు నెలల సగటు 3.25 కోట్ల షేర్లతో పోలిస్తే 15.56 కోట్ల షేర్లు ట్రేడ్ కాగా, బీఎస్ఈలో సగటు 41 లక్షలతో పోలిస్తే 58.89 లక్షల షేర్ల వాల్యూమ్ నమోదైంది. గ్రోవ్‌కు తొలి ప్రమోటర్లలో ఒకరైన రిబ్బిట్ క్యాపిటల్, కంపెనీలోని సుమారు 1.6% వాటాను ఒక్కో షేరుకు రూ. 195 ఫ్లోర్ ధర వద్ద దాదాపు రూ. 1,914 కోట్లకు విక్రయించాలని యోచిస్తోంది. రిబ్బిట్‌కు అనుబంధంగా ఉన్న సంస్థలు గతంలో కూడా ఈ కంపెనీలో షేర్లను విక్రయించాయి. మే 2026లో కూడా బల్క్ డీల్స్ ద్వారా ఇలా చేశాయి. తాజా లావాదేవీ తర్వాత ఈ షేర్లు 30 రోజుల లాక్-ఇన్‌కు లోబడి ఉంటాయని చెబుతున్నారు. ఈ త్రైమాసికంలో కంపెనీ బలమైన ఆర్థిక పనితీరును నివేదించినప్పటికీ, స్టాక్ ధరలో ఈ కదలిక చోటుచేసుకుంది. సమీకృత ప్రాతిపదికన,27 జూన్ త్రైమాసికంలో బిలియన్‌బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ నికర లాభం త్రైమాసిక ప్రాతిపదికన 7.1%, సంవత్సర ప్రాతిపదికన 94.28% పెరిగి రూ. 735 కోట్లకు చేరుకుంది. చివరి నిమిషంలో అమ్మకాల జోరు.. నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్.. కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం త్రైమాసిక ప్రాతిపదికన 0.26% స్వల్పంగా తగ్గినప్పటికీ, సంవత్సర ప్రాతిపదికన 66.01% వృద్ధితో రూ. 1,501 కోట్లకు చేరుకుంది. ఇది కంపెనీ ప్రధాన బ్రోకింగ్ , వెల్త్ మేనేజ్‌మెంట్ వ్యాపారాలలో గణనీయమైన వృద్ధిని సూచిస్తుంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లో యాక్టివ్ యూజర్ల సంఖ్య ప్రకారం, గ్రోవ్ భారతదేశంలోనే అతిపెద్ద డిజిటల్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్, స్టాక్ బ్రోకర్ గా ఉంది. దీనిని 2016లో ఫ్లిప్‌కార్ట్ మాజీ ఉద్యోగులైన లలిత్ కేశ్రే, హర్ష్ జైన్, నీరజ్ సింగ్, ఇషాన్ బన్సల్ స్థాపించారు. ఈ కంపెనీ ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. ఇది 2017లో తొలుత డైరెక్ట్ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌గా ప్రారంభమై, ఆ తర్వాత స్టాక్స్, డెరివేటివ్స్ రంగంలోకి విస్తరించింది. బిలియన్‌బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ ఐపీఓ 2025 నవంబర్ వచ్చింది. ఐపీఓ ఇష్యూ ప్రైస్ రూ.100 గా ఉంది. ఈ స్టాక్ 12




శాతం ప్రీమియంలో లిస్ట్ అయింది. ఆ తర్వాత పెరుగుతూ పోయింది. ప్రస్తుతం రూ. 196. ట్రేడవుతోంది. లిస్టింగ్ నుంచి ఇప్పటి వరకు దాదాపు 90 శాతానికిపైగా రాబడి ఇచ్చిందని డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# చివరి నిమిషంలో అమ్మకాల జోరు నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్..

బుధవారం నాటి దేశీయ స్టాక్ మార్కెట్ పయనం ఒక ఉత్కంఠభరితమైన క్రికెట్ మ్యాచ్‌ను తలపించింది. సెషన్ ప్రారంభంలో జాగ్రత్తగా లాభాల దిశగా అడుగులు వేస్తూ, మధ్యలో 24,300 పాయింట్ల కీలక మార్కును దాటి విజయంపై ఆశలు రేకెత్తించినప్పటికీ.. ఆఖరి ఓవర్లలో మ్యాచ్ చేజారినట్లే ముగింపు సమయంలో చోటుచేసుకున్న తీవ్ర అమ్మకాల ఒత్తిడి సూచీలను నష్టాల్లోకి నెట్టివేసింది. అయితే బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, మెటల్ రంగాలు అందించిన బలమైన మద్దతు మార్కెట్‌ను భారీ పతనం నుండి కాపాడింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 183 పాయింట్లు పడిపోయి 77,473 వద్ద స్థిరపడగా.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 127 పాయింట్లు క్షీణించి 24,208 వద్ద ముగిసింది. బిఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ కూడా 62 పాయింట్లు పడిపోయి 64,101 వద్ద ఆగింది. పతనం నమోదైనప్పటికీ, మార్కెట్ నిరాశాజనకంగా ఏమీ లేదని ట్రేడింగ్ సరళి స్పష్టం చేస్తోంది. ప్రధాన సూచీల్లో నష్టాలు ఉన్నప్పటికీ మార్కెట్ బ్రెడ్త్ సానుకూలంగానే ఉంది. అంటే నష్టపోయిన షేర్ల కంటే లాభాల్లో ముగిసిన కంపెనీల సంఖ్య ఎక్కువగా ఉండటం విశేషం. ఈ నాటి ట్రేడింగ్‌లో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగాలు మార్కెట్‌కు అసలైన రక్షణ కవచంగా నిలిచాయి. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ ఏకంగా 270 పాయింట్లు పుంజుకుని 57,784 వద్ద ముగిసింది. ముఖ్యంగా కోటక్ మహీంద్రా బ్యాంక్ దాదాపు 4 శాతం లాభంతో నిఫ్టీలోనే అగ్రగామి గెయినర్‌గా నిలవగా, హెచ్‌డిఎఫ్‌సి



లైఫ్, ఎస్‌బిఐ లైఫ్ షేర్లు 1 శాతం పైగా లాభపడ్డాయి. సిమెంట్ ధరల పెంపు వార్తలతో అల్ట్రాటెక్ సిమెంట్ 2 శాతం పుంజుకుంది. మరోవైపు, సానుకూల బ్రోకరేజ్ నివేదికతో హిందుస్థాన్ జింక్ ఏకంగా 6 శాతానికి పైగా దూసుకెళ్లడంతో సెయిల్, వేదాంత, ఎన్ఎమ్‌డిసి వంటి మెటల్ షేర్లలోనూ కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. అలాగే ప్రైవేట్ ఈక్విటీ నిధుల సమీకరణ వార్తలతో డీసీబీ బ్యాంక్ 2 శాతంపైగా లాభపడింది. ఏడాది కాలంలో మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించిన స్టాక్స్ ఇవే. మరోవైపు ఐటీ, కొన్ని వినియోగ రంగాలు ఇండెక్స్‌పై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్ల బలహీనత కారణంగా ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ తీవ్రంగా నష్టపోయి నిఫ్టీ పతనానికి ప్రధాన కారణమైంది. అలాగే అవెన్యూ సూపర్‌మార్ట్స్ షేర్లు బ్లాక్ డీల్ ఒత్తిడితో 2 శాతం, ప్రీమియర్ ఎనర్జీస్ అధిక వాల్యూమ్‌తో 4 శాతం పడిపోయాయి. సానుకూల వార్తలు వచ్చినప్పటికీ వరుణ్ బెవరేజెస్, జూబిలెంట్ ఫుడ్‌వర్క్స్ షేర్లు 3 శాతానికి పైగా నష్టపోయి 'వదంతిపై కొనడం, వార్తపై అమ్మడం' అనే రీతిలో లాభాల స్వీకరణకు గురయ్యాయి. డిఫెన్స్ రంగంలో భారత్ ఫోర్జ్ పడిపోగా, మజగావ్ డాక్, సోలార్ ఇండస్ట్రీస్ లాభపడటంతో మిశ్రమ ధోరణి కనిపించింది. మొత్తంమీద ఐటీ, వినియోగ రంగాల నుండి నిధులు బయటకు వచ్చి బ్యాంకింగ్, మెటల్ రౌండ్లకు మళ్లడం బుధవారం నాటి ట్రేడింగ్‌లో స్పష్టమైంది. తదుపరి సెషన్‌లో నిఫ్టీ 24,200 మద్దతు స్థాయిని నిలబెట్టుకుని 24,300 వైపు పయనిస్తుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

# మూడోసారి అదృష్టం కలిసొస్తుందా టాటా సన్స్ ఛైర్మన్ పీఠంపై నోయెల్ టాటా పేరు మళ్లీ తెరపైకి

భారతీయ వ్యాపార రంగానికి దిశానిర్దేశం చేసే టాటా సామ్రాజ్యంలో ఒకప్పుడు ప్రచారానికి దూరంగా.. తెరవెనుక కీలక పాత్ర పోషించిన నోయెల్ టాటా, నేడు అత్యంత ప్రభావవంతమైన స్థానానికి చేరుకున్నారు. ఒకప్పుడు టాటా సన్స్ ఛైర్మన్ పదవికి రెండుసార్లు పరిశీలనకు వచ్చి దూరమైన ఆయన.. ఇప్పుడు గ్రూప్ తదుపరి ఛైర్మన్ ఎవరనేది నిర్ణయించడంతో పాటు, బహుళ బిలియన్ డాలర్ల టాటా గ్రూప్ భవిష్యత్ దిశను నిర్దేశించే ప్రధాన కేంద్రబిందువుగా అవతరించారు. 2012లో రతన్ టాటా రిటైర్మెంట్ సమయంలో నోయెల్ పేరు ఛైర్మన్ రేసులో విపరీతంగా వినిపించినప్పటికీ.. బోర్డు ఊహించని రీతిలో సైరస్ మిస్త్రీని ఎంచుకుంది. ఆ తర్వాత 2016లో సైరస్ మిస్త్రీని నాటకీయ పరిణామాల మధ్య తొలిగించినప్పుడు.. తాత్కాలిక ఛైర్మన్‌గా రతన్ టాటా తిరిగి వచ్చారు. ఆ తరుణంలోనూ నోయెల్ పేరు మళ్లీ తెరపైకి వచ్చినప్పటికీ, చివరికి టీసీఎస్ అధిపతి ఎన్. చంద్రశేఖరన్ వైపు మొగ్గు చూపారు. అలా రెండుసార్లు అగ్రపదవి చేజారినప్పటికీ.. నోయెల్ నిరాశ చెందకుండా తన కార్పొరేట్ ప్రయాణాన్ని నిశ్శబ్దంగా కొనసాగించారు. నోయెల్ టాటా శైలి రతన్ టాటా లాగా పబ్లిక్ ప్రదర్శనలు, భారీ ప్రకటనలకు వేదిక కాలేదు. ఆయన ఎప్పుడూ ఫలితాలకే ప్రాధాన్యతనిచ్చారు. 1999లో టాటా గ్రూప్ రిటైల్ విభాగం 'ట్రెంట్' బాధ్యతలు స్వీకరించిన నోయెల్, 'వెస్ట్‌సైడ్' బ్రాండ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపారు. అనంతరం అతితక్కువ సమయంలోనే అత్యంత విజయవంతమైన రీటైల్ విప్లవంగా మారిన 'జూడియో' విస్తరణ వెనుక ఆయన నిశ్శబ్ద వ్యూహాలే ఉన్నాయి. అలాగే టాటా ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆయన హయాంలో కంపెనీ టర్నోవర్ $500 మిలియన్ల నుండి ఏకంగా $3 బిలియన్లకు పైగా పెరిగింది. వోల్టాస్, టాటా స్టీల్, టైటాన్ వంటి బోర్డుల్లో సుదీర్ఘ అనుభవం ఆయనకు వివిధ రంగాలపై పూర్తి పట్టు సాధించేలా చేసింది. చంద్రశేఖరన్ రాజీనామా.. టాటా గ్రూప్ కొత్త వారసుడిని వణికిస్తున్న ఎన్నో సవాళ్లు.. ముఖ్యంగా ఆ ఒక్కటే..



అయితే, 2024 అక్టోబర్‌లో రతన్ టాటా మరణం ఈ వ్యాపార కుటుంబ చరిత్రలోనే అతిపెద్ద మలుపుగా మారింది. రతన్ టాటా నిష్క్రమణ తర్వాత, టాటా సన్స్‌లో ఏకంగా 66 శాతం మెజారిటీ వాటా ఉన్న శక్తివంతమైన 'టాటా ట్రస్ట్స్' ఛైర్మన్‌గా నోయెల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ వెంటనే అక్టోబర్ 2024లో ఆయన టాటా సన్స్ బోర్డులో నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా చేరారు. ఒకప్పుడు హోల్డింగ్ కంపెనీకి ఛైర్మన్ రేసులో ఉన్న వ్యక్తి.. ఇప్పుడు ఆ హోల్డింగ్ కంపెనీని శాసించే మెజారిటీ వాటాదారుల అధిపతిగా మారడం విశేషం. ప్రస్తుత ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ పదవీకాలం ముగింపునకు రానుండటంతో.. టాటా గ్రూప్‌కు తదుపరి నాయకుడిని ఎంచుకునే కీలక బాధ్యత నోయెల్ టాటా నేతృత్వంలోని బోర్డు మరియు టాటా ట్రస్ట్స్ చేతుల్లోనే ఉంది. గతేడాది ప్రపంచవ్యాప్తంగా $180 బిలియన్లకు పైగా ఆదాయాన్ని ఆర్జించి, 10 లక్షల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్న ఈ అతిపెద్ద నెట్‌వర్క్‌ను ముందుండి నడిపించే వ్యక్తిని ఎంపిక చేయడమే కాకుండా, టాటా సన్స్‌ను పబ్లిక్ లిస్టింగ్ చేయాలా వద్దా అనే సున్నితమైన అంశాన్ని తేల్చడం నోయెల్ ముందున్న ప్రధాన సవాలు. దశాబ్దాలుగా ప్రచారానికి దూరంగా ఉంటూ తన సామర్థ్యాన్ని నిరూపించుకున్న నోయెల్ టాటా, ఇప్పుడు టాటా గ్రూప్ తదుపరి శతాబ్దపు ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే సంరక్షకుడిగా నిలిచారు.

# క్యాష్ లేకుండా బతకడం కష్టమా.. యూపీఐ దూసుకుపోతున్నా భారత్ ఇంకా నగదు పైనే ఎందుకు ఆధారపడుతోంది

భారత ఆర్థిక వ్యవస్థలో డిజిటల్ చెల్లింపుల వినియోగం విపరీతంగా పెరుగుతున్నప్పటికీ..దేశంలో నగదు చలామణి తగ్గకపోవడం ఒక ఆసక్తికరమైన ఆర్థిక ధోరణిని ప్రతిబింబిస్తోంది. భారతదేశంలో డిజిటల్ విప్లవం, భౌతిక కరెన్సీ వాడకం ఒకదానికొకటి పోటీ పడకుండా సమాంతరంగా విస్తరిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వివరాల ప్రకారం దేశంలో చలామణిలో ఉన్న మొత్తం కరెన్సీ విలువ రెండంకెల స్థాయిలో నిలకడైన వృద్ధిని నమోదు చేస్తోంది. ప్రస్తుతం కేంద్ర బ్యాంకు వద్ద సుమారు 17,600 కోట్ల నోట్లు చలామణిలో ఉండగా, ఏటా సగటున 2,800 నుండి 3,000 కోట్ల కొత్త నోట్లను ముద్రించి అందులో 2,100 కోట్ల నోట్లను వ్యవస్థలోకి పంపిణీ చేస్తున్నారు. గత దశాబ్ద కాలంలో దేశంలోని కరెన్సీ నిల్వలు రెట్టింపు కంటే ఎక్కువ పెరిగి 2026 నాటికి దాదాపు రూ. 42.43 లక్షల కోట్లకు చేరడం భౌతిక కరెన్సీకి ఉన్న ఆదరణను స్పష్టం చేస్తోంది. డిజిటల్ చెల్లింపులు, ముఖ్యంగా యూపీఐ వాడకం గణనీయంగా పెరిగినప్పటికీ నగదు డిమాండ్ స్థిరంగా కొనసాగడానికి ప్రధానంగా గ్రామీణ మరియు టైర్ యేతర నగరాల్లోని ఆర్థిక పరిస్థితులే కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. మెట్రో నగరాల వెలుపల తక్కువ ఆదాయ వర్గాలు, వృద్ధులు, చిన్న వ్యాపారులు ఇప్పటికీ చెల్లింపుల కోసం భౌతిక కరెన్సీపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. గత పదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో నెలవారీ తలసరి వినియోగ వ్యయం 164 శాతం పెరగడం వల్ల అక్కడ కొనుగోలు శక్తితో పాటు నగదు డిమాండ్ కూడా పెరిగింది. మరోవైపు, చిన్న రిటైల్ వ్యాపారులలో యూపీఐపై మర్చంట్ డిస్కౌంట్ రేట్లు వర్తించే అవకాశాలు ఉండటం మరియు లాభాల మార్జిన్లు తక్కువగా ఉండటం వల్ల వారు నేటికీ నగదు లావాదేవీలకే ప్రాధాన్యత ఇస్తున్నారు.భారత్‌లో సంక్షోభం.. మూడేళ్లలో మాయమైన 9 వేల ఏటీఎంలు..అసలు ఏం జరుగుతోంది.. అయితే ఈ పసిడి-నగదు వ్యవస్థ వెనుక మరొక భిన్నమైన చిత్రాన్ని ఏటీఎంల గణాంకాలు చూపుతున్నాయి. దేశంలో చలామణిలో ఉన్న మొత్తం కరెన్సీ పెరుగుతున్నప్పటికీ, బ్యాంకింగ్ ఏటీఎం మరియు క్యాష్ రీసైక్లర్ యంత్రాల నెట్‌వర్క్ మాత్రం గత మూడేళ్లుగా క్షీణిస్తోంది. ఇండస్ ఈక్విటీ అడ్వైజర్స్ గణాంకాల ప్రకారం 2024 మార్చి నాటికి దేశవ్యాప్తంగా ఉన్న 2,18,815 ఏటీఎంలు 2026 నాటికి సుమారు 2,09,812కి పడిపోయాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ ఏటీఎం వాటాను పెంచుకోగా, ప్రైవేట్ బ్యాంకులు తమ నెట్‌వర్క్‌ను ఉపసంహరించుకుంటూ వెనుకంజ వేశాయి. కేవలం యంత్రాల సంఖ్య తగ్గడమే కాక, ఏటీఎంల ద్వారా జరిగే విత్‌డ్రాయల్స్ విలువ కూడా తీవ్రంగా పడిపోయింది. రెండేళ్ల వ్యవధిలోనే ఏటీఎం నగదు లావాదేవీల విలువ రూ. 2.77 లక్షల కోట్ల నుండి రూ. 2.20 లక్షల కోట్లకు తగ్గి 20 శాతానికి పైగా క్షీణతను చవిచూసింది. ఇదే సమయంలో ఆన్‌లైన్



లావాదేవీల పరిమాణం రెట్టింపై 33.51 కోట్లకు చేరడం మరియు డెబిట్ కార్డ్ స్వైపింగ్ ఖర్చులు పడిపోవడం గమనార్హం. అంటే, భారతీయులు ఏటీఎంల నుండి నగదును విత్‌డ్రా చేయడానికి లేదా డెబిట్ కార్డులు స్వైప్ చేయడానికి బదులుగా రోజువారీ స్వల్పకాలిక లావాదేవీలకు యూపీఐని వాడుతున్నారు. అయితే అత్యవసర నిల్వలు, పెద్ద మొత్తంలో పొదుపు, గ్రామీణ వినియోగానికి భౌతిక నగదును తమ వద్దే ఉంచుకుంటున్నారు. ఈ విధంగా బ్యాంకులు ఏటీఎం విస్తరణను నెమ్మదింపజేస్తున్నప్పటికీ, భారతదేశంలో డిజిటల్ చెల్లింపులు మరియు నగదు ఆర్థిక వ్యవస్థ రెండూ ఒకదానికొకటి తోడ్పడుతూ ముందుకు సాగుతున్నాయి.

# పూర్తి ట్యాంక్, ఫుల్ ఛార్జ్‌తో 1,100 కిమీ ఎంజీ టొమాహాక్ పీహెచ్ఈవీ




జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా దేశీయ మార్కెట్లో కొత్త హెక్టర్ టొమాహాక్ ఎస్‌యూవీని విడుదల చేసింది. ఇందులో ఎలక్ట్రిక్ (ఈవీ), ప్లగ్-ఇన్ హైబ్రిడ్ (పీహెచ్ఈవీ) వేరియంట్లను అందుబాటులోకి తీసుకొచ్చింది.హెక్టర్ టొమాహాక్ పీహెచ్ఈవీ ధర 'బ్యాటరీ యాజ్ ఏ సర్వీస్' (బీఏఏఎస్) విధానంలో రూ.21.79 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. బ్యాటరీ సబ్‌స్క్రిప్షన్ కోసం కిలోమీటరుకు రూ.3.2 చెల్లించాల్సి ఉంటుంది. బీఏఏఎస్ లేకుండా ఈ మోడల్ ధర రూ.25.69 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. పూర్తి ట్యాంక్, పూర్తి ఛార్జ్‌తో ఈ ఎస్‌యూవీ 1,100 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదని కంపెనీ ప్రకటించింది.పీహెచ్ఈవీలో 1.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్, డెడికేటెడ్ హైబ్రిడ్ ట్రాన్స్‌మిషన్‌తో పాటు 20.5 కిలోవాట్ అవర్ బ్యాటరీ ప్యాక్‌ను అమర్చారు. కేవలం ఎలక్ట్రిక్ మోడ్‌లో 115 కిలోమీటర్లకు పైగా ప్రయాణించవచ్చని కంపెనీ తెలిపింది. ఇందులో 148 కిలోవాట్ ఎలక్ట్రిక్ మోటార్‌ను ఉపయోగించారు. ఈ కారు సుమారు 9 సెకన్లలో గంటకు 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది.అటు హెక్టర్ టొమాహాక్ ఈవీని బీఏఏఎస్ విధానంలో రూ.13.99 లక్షల ప్రారంభ ధరతో విడుదల చేశారు. బీఏఏఎస్ లేకుండా దీని ధరలు రూ.19.49 లక్షల నుంచి రూ.23.49 లక్షల వరకు ఉన్నాయి. ఇందులో 69.2 కిలోవాట్ అవర్ బ్యాటరీ ప్యాక్‌ను అందించారు. ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 517 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చని ఎంజీ తెలిపింది. ఈ ఎస్‌యూవీకి సెప్టెంబర్ నుంచి డెలివరీలు ప్రారంభం కానున్నాయి.టొమాహాక్ ఈవీలో 15.6 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ వ్యవస్థ, 8.8 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, వైర్‌లెస్ యాపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, వైర్‌లెస్ ఛార్జర్, పనోరమిక్ సన్‌రూఫ్ వంటి ఫీచర్లను అందించారు. 10 స్పీకర్ల ఇన్ఫినిటీ సౌండ్ సిస్టమ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, 256 కలర్ యాంబియంట్ లైటింగ్ కూడా ఉన్నాయి.ఈవీ వేరియంట్‌లో 150 కిలోవాట్ శక్తి, 310 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే ఎలక్ట్రిక్ మోటార్‌ను ఉపయోగించారు. గంటకు 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని 8.2 సెకన్లలో అందుకుంటుంది. 90 కిలోవాట్ డీసీ ఫాస్ట్ ఛార్జర్‌తో 30 నుంచి 80 శాతం వరకు సుమారు 35 నిమిషాల్లో ఛార్జ్ చేసుకోవచ్చని కంపెనీ వెల్లడించింది.

## ఫోక్స్‌వ్యాగన్‌లో తీవ్ర సంక్షోభం.. 50 వేల ఉద్యోగాలకు ఎసరు



ప్రపంచ ఆటో దిగ్గజం ఫోక్స్‌వ్యాగన్ తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. అమ్మకాలు తగ్గడం, చైనా కంపెనీల నుంచి పోటీ పెరగడం, ఉత్పత్తి వ్యయాలు అధికంగా ఉండటంతో భారీ పునర్వ్యవస్థీకరణకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా 50 వేల వరకు ఉద్యోగాలు తగ్గించే అవకాశం ఉంది. దీంతో జర్మనీలో ఉద్యోగుల ఆగ్రహం తీవ్ర స్థాయికి చేరింది.ఫోక్స్‌వ్యాగన్ ప్రధాన కార్యాలయం ఉన్న వోల్ఫ్స్‌బర్గ్‌లో మంగళవారం 10 వేల మందికి పైగా కార్మికులు గుమికూడారు. సంస్థను పోటీకి తగినట్లు మార్చుకోవాల్సిన అవసరం ఉందని సీఈవో ఒలివర్ బ్లూమ్ వారికి చెప్పారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. బ్లూమ్ ప్రసంగానికి కార్మికుల నుంచి తీవ్ర నిరసన ఎదురైంది. కొందరు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.50 వేల ఉద్యోగాల కోతపై యాజమాన్యం చర్చిస్తోంది. ఇందులో సగం వరకు జర్మనీలో ఉండొచ్చని తెలుస్తోంది. అయితే ఇవి ప్రస్తుతం పరిశీలిస్తున్న అవకాశాలేనని కంపెనీ స్పష్టం చేసింది. స్వచ్ఛంద పదవీ విరమణ, ముందస్తు రిటైర్‌మెంట్, కొత్త నియామకాలపై ఆంక్షల ద్వారా ఉద్యోగుల సంఖ్యను తగ్గించాలని భావిస్తోంది.జర్మనీలోని పలు ప్లాంట్ల భవిష్యత్తుపైనా అనిశ్చితి నెలకొంది. ఒస్నాబ్రూక్ ప్లాంట్‌లో వచ్చే ఏడాది ఉత్పత్తి నిలిచిపోనుంది. మరో నాలుగు ప్లాంట్ల భవిష్యత్తు 2030 తర్వాత ఎలా ఉంటుందన్నది స్పష్టంగా లేదు.ఫోక్స్‌వ్యాగన్‌కు చైనా కార్ల తయారీ సంస్థల నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాల విభాగంలో చైనా కంపెనీలు వేగంగా ఎదుగుతున్నాయి. చైనాలో ఫోక్స్‌వ్యాగన్ అమ్మకాలు కూడా తగ్గాయి. అమెరికా టారిఫ్‌లు, అధిక ఉత్పత్తి వ్యయాలు సమస్యను మరింత పెంచుతున్నాయి.కంపెనీ వ్యయాలు కొంతమంది పోటీదారుల కంటే 30 శాతం అధికంగా ఉన్నాయని బ్లూమ్ తెలిపారు. కొత్త టెక్నాలజీపై పెట్టుబడులు పెడుతూనే ఖర్చులు తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఫోక్స్‌వ్యాగన్‌కు ఎదురైంది.జర్మనీ కార్మిక సంఘాలు, లోయర్ సాక్సనీ రాష్ట్రం ప్రత్యామ్నాయ ప్రణాళికలను సిద్ధం చేశాయి. సెప్టెంబర్ 4న జరగనున్న పర్యవేక్షణ మండలి సమావేశంలో వీటిపై చర్చించే అవకాశం ఉంది.

## కొలంబో టెస్టు: ముందే ముగిసిన నాలుగో రోజు ఆట విజయానికి చేరువలో టీమిండియా




భారత్, శ్రీలంక మధ్య కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్ ఉత్కంఠభరిత దశకు చేరుకుంది. అయితే, కీలకమైన నాలుగో రోజు ఆటలో వర్షం పదేపదే అంతరాయం కలిగించడంతో అంపైర్లు ఆటను ముందుగానే రద్దు చేశారు. ఆట ముగిసే సమయానికి, ఫాలోఆన్ ఆడుతున్న శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 229 పరుగులు చేసింది. ప్రస్తుతం 16 పరుగుల స్వల్ప ఆధిక్యంలో ఉన్నప్పటికీ, మ్యాచ్ పూర్తిగా భారత్ నియంత్రణలో ఉంది.నాలుగో రోజు ఉదయం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌ను 290 పరుగుల వద్ద ముగించిన భారత్, వెంటనే ఫాలోఆన్ ఇచ్చింది. తొలి ఇన్నింగ్స్‌తో పోలిస్తే రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక బ్యాటర్లు మెరుగైన ఆటతీరు కనబరిచారు. ముఖ్యంగా, మరోసారి అద్భుతంగా ఆడిన పసిందు సూరియబండార (92), కమిందు మెండిస్ (55) భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు కీలకమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పి, శ్రీలంకకు మంచి ఆధిక్యం అందించేలా కనిపించారు. వీరి నిలకడతో శ్రీలంక శిబిరంలో ఆశలు చిగురించాయి.అయితే, దూకుడుగా ఆడే క్రమంలో కమిందు మెండిస్ చేసిన ఒక పొరపాటు మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో అనవసర షాట్‌కు ప్రయత్నించి స్క్వేర్ లెగ్ వద్ద గాల్లోకి బంతిని లేపాడు. అక్కడ ఫీల్డింగ్ చేస్తున్న శుభ్‌మన్ గిల్ వెనక్కి పరుగెత్తుతూ అద్భుతమైన క్యాచ్ అందుకోవడంతో శ్రీలంక పతనం ప్రారంభమైంది. ఆ వికెట్ పడిన తర్వాత టీమిండియా పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. కొద్దిసేపటికే, సెంచరీకి చేరువలో ఉన్న సూరియబండారను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ ధనంజయ డి సిల్వా (23), నిరోషన్ డిక్వెల్లా (6) కూడా ఎక్కువసేపు నిలవలేకపోయారు.వర్షం కారణంగా ఆట నిలిపివేసే సమయానికి, సోనల్ దినుషా (7), కేశర నువంత (3) క్రీజులో ఉన్నారు. మరో 8 ఓవర్లలో కొత్త బంతి అందుబాటులోకి రానుండటం భారత బౌలర్లకు మరింత అనుకూలించే అంశం. ఐదో రోజు వర్షం ముప్పు ఉన్నప్పటికీ, వాతావరణం అనుకూలిస్తే మ్యాచ్ ఫలితం తేలడం ఖాయం. ఈ మ్యాచ్‌లో గెలవాలంటే భారత్ మరో 4 వికెట్లు పడగొట్టి, ఆపై లక్ష్యాన్నిఛేదించాల్సి ఉంటుంది. బౌలర్లలో మానవ్ సుతార్ రెండు వికెట్లు తీయగా, సిరాజ్, ప్రసిద్ధ్, జడేజా, సారాంశ్ జైన్ తలో వికెట్ సాధించారు.



# కెరీర్‌ను మలుపుతిప్పిన అవకాశం

ఒక్కోసారి మనం చేసే చిన్న ప్రయత్నాలే జీవితాన్ని కొత్త మార్గంలో నడిపిస్తాయి. తన సినీ ప్రయాణాన్ని కూడా ఓ చిన్న సంఘటనే మలుపుతిప్పిందని చెప్పింది కన్నడ భామ రుక్మిణి వసంత్. సినీరంగ ప్రవేశం చేసిన అనతికాలంలోనే ఈ సొగసరి అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఎదిగింది. ముఖ్యంగా 'కాంతార ఛాప్టర్-1' ఆమెకు పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్‌ని తీసుకొచ్చింది. తొలినాళ్లలో కన్నడంలో చేసిన 'సప్తసాగరదాచే ఎల్లో' ( తెలుగులో 'సప్తసాగరాలు దాటి') చిత్రం కెరీర్‌కు బ్రేక్‌నిచ్చింది. తాజా ఇంటర్వ్యూలో ఈ సినిమా ఛాన్స్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది రుక్మిణి వసంత్. ఈ సినిమా కాస్టింగ్ కాల్ ప్రకటన చూసి దర్శకుడికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ చేశానని, పెద్దగా ఆశలేవీ పెట్టుకోకుండా చేసిన చిన్న ప్రయత్నం తన కెరీర్‌ను మలుపుతిప్పుతుందని అస్సలు ఊహించలేదని తెలిపింది. 'ఇన్‌స్టాగ్రామ్ ద్వారా నేను పంపించిన మెసేజ్‌కు దర్శకుడు హేమంత్ రావు రిప్లై ఇచ్చారు. ఆ తర్వాత మెయిల్ ద్వారా నా రెస్యూమ్ పంపించాను. అలా పెద్దగా ప్రయత్నాలేవీ లేకుండానే సినిమాలో నాయికగా ఛాన్స్ దక్కింది. అందుకే ఆ సినిమా నాకెప్పుడూ ప్రత్యేకం' అని చెప్పింది రుక్మిణి వసంత్. ప్రస్తుతం ఈ భామ తెలుగులో ఎన్టీఆర్ సరసన 'డ్రాగన్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్నది.




# ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ డాయ్‌రా

కరీనాకపూర్, పృథ్వీరాజ్ సుకుమారన్ జంటగా నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'డాయ్‌రా'. మేఘనా గుల్జార్ దర్శకురాలు. ఈ నెల 31న ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా బుధవారం స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. యథార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భిన్న ధృవాల్లాంటి ఇద్దరు పోలీస్ ఆఫీసర్స్ ఓ కేసు పరిశోధనలో ఎదుర్కొన్న సవాళ్లు, నేరాన్ని వారిద్దరు చూసే దృష్టికోణం నేపథ్యంలో కథ ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుందని, ఎమోషనల్ క్రైమ్ డ్రామాగా ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. జంగ్లీ పిక్చర్స్, డాక్టర్ జయంతిలాల్ గాడా పెన్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.



# టైటిల్ తెలిసేది ఆరోజే!

అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై రూపొందుతున్న ఈచిత్రానికి రా కార్తీక్ దర్శకుడు. నిన్నేపెళ్లాడతా, ఆవిడా మా ఆవిడే చిత్రాల్లో నాగార్జునకు జోడీగా నటించిన టబూ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తుండటం విశేషం. నాగార్జున పుట్టినరోజైన ఆగస్ట్ 29న ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్టు బుధవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. అభిమానులు పండుగ చేసుకునేలా అద్భుతమైన టైటిల్‌ని ఈ సినిమాకు నిర్ణయించినట్టు వారు చెప్పారు. ఈ టైటిల్ గ్లింప్స్‌లోనే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు కూడా వెల్లడికానున్నాయని వారు పేర్కొన్నారు. దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే.

# నా లైఫ్‌లో అదే రోమాంచకం



'ఈ సినిమా నేను చూశాను. చాలా బావుంది. హీరో క్యారెక్టరైజేషన్ ఇన్నోసెంట్‌గా ఉంటుంది. అలాంటి పాత్రలో నటించి మెప్పించడం కష్టం. హీరో, హీరోయిన్, వారి స్నేహితుల పాత్రలు చూస్తుంటే సినిమాలా అనిపించదు. పక్కనుంచి వీళ్లను చూస్తున్నట్టు అనిపిస్తుంది. కథ విన్నప్పుడు ఎంతగా నవ్వానో, చూస్తున్నప్పుడు అంతకంటే ఎక్కువగా నవ్వాను. మా భద్రకాళి పిక్చర్స్ సంస్థ నిర్మించిన చిత్రాలన్నింటికీ సెన్సార్ 'ఏ' సర్టిఫికెట్లే వచ్చాయి. రాబోతున్న 'స్పిరిట్'కి కూడా 'ఏ' సరిఫికెట్టే వస్తుంది. కానీ ఈ సినిమా వల్ల మా సంస్థకు తొలిసారి క్లీన్ యు/ఏ సర్టిఫికెట్ రానున్నది. సినిమా అంతా ఓ ఫ్లోలో కామెడీతో వెళ్తుంది. ఫ్యామిలీస్‌తో వచ్చి ఈ సినిమాను ఎంజాయ్ చేయండి. నా లైఫ్‌లో 'రోమాంచకం' అంటే ప్రభాస్ అన్నతో సినిమా చేయడమే' అని అగ్ర దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా అన్నారు. ఆయన సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ నిర్మించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'రోమాంచకం'. సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ జంటగా నటించిన ఈ చిత్రానికి వేణుగోపాల్‌రెడ్డి దర్శకుడు. ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మాత. సెప్టెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సందీప్‌రెడ్డి వంగా మాట్లాడారు. ఈ సినిమా చూసి ప్రతి ఒక్కరూ ప్రేమలో పడతారని కథానాయిక అనంతిక సనిల్‌కుమార్ అన్నారు. భద్రకాళీ పిక్చర్స్‌లో రానున్న ఫన్ అండ్ క్యూట్ ఎంటర్‌టైనర్ ఇదని హీరో సుమంత్ ప్రభాస్ నమ్మకంగా చెప్పారు. ఇంకా నిర్మాత ప్రణయ్‌రెడ్డి వంగా, డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డీవోపీ పవన్ పప్పుల, సంగీత దర్శకుడు వాసుకి వైభవ్, కాస్ట్యూమ్ డిజైనర్ సంకీర్తన కూడా మాట్లాడారు.

# కర్ణాటక సంగీతం నేపథ్యంలో

ప్రకాష్‌రాజ్, మేక శ్రీకాంత్, మధుబాల, అక్షయ్ లగుసాని, సుష్మితశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన సిరీస్ 'జగమే సంగీతం'. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌ను సుస్మిత కొణిదెల నిర్మించారు. మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఎనిమిది ఎపిసోడ్‌లలో మ్యూజికల్ డ్రామాగా ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. కర్ణాటక సంగీత సంప్రదాయాలు, కుటుంబ అనుబంధాలు, సంఘర్షణ నేపథ్యంలో ఈ సిరీస్‌ను తీర్చిదిద్దామని మేకర్స్ తెలిపారు. తాను ఈ సినిమాలో కర్ణాటక సంగీత పండితుడు శాస్త్రి పాత్రలో కనిపిస్తానని, సంగీతం ప్రజలను ఎలా ఏకం చేస్తుందో తెలిపే అంశాన్ని ఈ సిరీస్‌లో అద్భుతంగా చూపించారని ప్రకాష్‌రాజ్ పేర్కొన్నారు. ఆర్టిస్టులంతా ఈ కథకు ప్రాణం పోశారని దర్శకుడు పల్నాటి సూర్యప్రతాప్ తెలిపారు.



I PRINTED, PUBLISHED & OWNED By M.SUNIL KUMAR at printed at Global printers #10 MIE Industrial Estate,Kallur,kurnool,Andhrapradesh.
Published from Hno: 4-86-1 New postal Colony,Balaji nagar,Kurnool,Andhrapradesh- 518003.EDITOR : M.sunil kumar, #1/339/17, sree ram nagar, bharpet,near nobel college ,ram-jal road Adoni kurnool district- 518301 Andhra Pradesh. E-mail: Suryaudhayamdaily@gmail.com